

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలి - మంత్రి లోకేష్ 2

రేపు టెన్త్ ఫలితాలు విడుదల 5

## పోప్ మరణం బాధాకరం

### సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వినయం, కరుణ, శాంతి సందేశాలతో లక్షలాది ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఆధ్యాత్మిక నాయకుడు, పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధ కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పోప్ ఇక లేరన్న సమాచారంతో ఎక్స్ వేదికపై పోస్టు పెట్టిన చంద్రబాబు 'ఆశకు దీపంలా నిలిచిన ఆయన మానవాళిని ప్రేమ, దయతో నడిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున, ప్రపంచ కాథలిక్ సమాజానికి, ఆయన లోతైన వారసత్వంతో స్ఫూర్తించిన వారందరికీ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

***కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు.***

(పూర్తి వివరాలు 14లో)

## పాలన, సంక్షేమంలో సివిల్ సర్వెంట్ల పాత్ర కీలకం

### - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా అందరు సివిల్ సర్వెంట్లకు సోమవారం సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. పాలన, సంక్షేమంలో మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పరివర్తనాత్మక మార్పును తీసుకువస్తున్నారు. సవాళ్లను అధిగమించారు. మన దేశానికి సేవ చేయడంలో మీ కృషి, అవిశ్రాంత అంకితభావం ప్రశంసనీయం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## దుర్యోధనుడికి లోకమంతా దుర్మార్గంగానే కనబడుతుంది!

- తమకంటిలో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతుకుతున్న జగన్ ముఠా
- జగన్ పాలనలో విషపూరిత మద్యం తాగి 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనమయ్యింది నిజం
- లిక్కర్ స్కాంలో లక్ష కోట్లు కొల్లగొట్టిన జగన్ కోటరీ
- పోలవరం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించింది జగన్ ప్రభుత్వమే
- నాడు సైబరాబాద్‌పై నిందలు -నేడు అమరావతిపై విద్వేష దాడి
- నాడు కియా రాయితీలపై నిందలు - నేడు టీసీఎస్ భూకేటాయింపులపై అపవాదులు
- ఐదు లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని కబ్జాలు చేసిన జగన్ ముఠా
- సూపర్ సిక్స్ అమలు చేసేది ఖాయం -వైకాపా దివాళా తీసేది నిజం
- నవరత్నాల్ని నవ మోసాలు చేసిన జగన్ పాలన
- పింఛన్లు మొదటి ఏడాదిలో జగన్ రూ.250 పెంచగా... చంద్రన్న రూ.1000 పెంచారు.
- మెగా డిఎస్సీ హామీపై జగన్ మొండిచేయి చూపగా.. లోకేష్ మొదటి ఏడాదే నోటిఫికేషన్ ఇచ్చారు
- జగన్ పాలనలో విషపూరిత మద్యం క్వార్టర్ రూ.180.. చంద్రన్న పాలనలో నాణ్యమైన మద్యం రూ.99
- నాడు శాండ్ మాఫియాతో 40 లక్షల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేదు-నేడు ఉచిత ఇసుకతో కళకళ
- అవినీతి సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం-19

3









## తెలుగుయువత నేత సురేంద్ర మృతి కలిచివేసింది

- మంత్రి నారా లోకేష్ సంతాపం
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా

2

### సీఎం చంద్రబాబు లక్ష్యం మేరకు..

## చకచకా పోలవరం పనులు

- 202 మీటర్లు పూర్తయిన డయాఫ్రమ్ వాల్
- ఈ ఏడాది డిసెంబర్‌కు మొత్తం పూర్తి చేస్తాం
- డయాఫ్రమ్ వాల్‌తో సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ పనులు
- 2027 డిసెంబర్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ పోలవరం పూర్తి
- మీడియాతో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

2





## ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

4

- ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలి
- సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపర్చాలి
- లోటుపాట్లు ఉంటే తక్షణం సరిచేసుకోవాలి
- అధికారులతో సమీక్షలో మంత్రుల బృందం ఆదేశాలు

## అధునాతన సౌకర్యాలతో వసతిగృహాలు

- నవంబరులోపు పూర్తి చేయాలి
- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య
- వారి కోసం ఎంత ఖర్చునైనా భరిస్తాం
- మెరుగైన వసతులపై సీఎం ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

6



## నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణతో ఉద్యోగాలు

- భోజన వసతి, యూనిఫామ్, మెటీరియల్
- యువత సద్వినియోగం చేసుకోవాలి
- సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి

7



## మెగా డీఎస్సీతో ఉద్యోగాల పండుగ!

- నాడు జగన్‌రెడ్డి దగా డీఎస్సీ
- ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయని జగన్
- 2014-19 మధ్య రెండు డీఎస్సీలతో 18 వేల ఉద్యోగాలు ఇచ్చిన చంద్రబాబు
- ఐదేళ్ల వైసీపీ పాలన టీచర్లకు నరకమే
- నేడు కూటమి ప్రభుత్వ మెగా డీఎస్సీపై జగన్‌రెడ్డి అక్కసు
- నీలి మీడియా సాక్షిలో అసత్య కథనాలతో దుష్ప్రచారం

5

## కసిరెడ్డి ఆటకట్టు!

- దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డి
- శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు

4



## జగన్ పాలనలో టీచర్ల భర్తీ గుండు సున్నా

- అసత్య ప్రచారాలతో మభ్యపెడుతున్నారు
- డీఎస్సీ నోటిఫికేషన్ జీర్ణించుకోలేక దుష్ప్రచారం
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ


7



చైతన్యరథం

## పాలన, సంక్షేమంలో సివిల్ సర్వెంట్ల పాత్ర కీలకం

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): సివిల్ సర్వీసెస్ దినోత్సవం సందర్భంగా అందరు సివిల్ సర్వెంట్లకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ..పాలన, సంక్షేమంలో మీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. పరివర్తనాత్మక మార్పును తీసుకువస్తున్నారు. సవాళ్లను అధిగమించారు. మన దేశానికి సేవ చేయడంలో మీ కృషి, అవిశ్రాంత అంకితభావం ప్రశంసనీయం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పోప్ మరణం బాధాకరం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): వినయం, కరుణ, శాంతి సందేశాలతో లక్షలాది ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఆధ్యాత్మిక నాయకుడు, పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం చాలా బాధ కలిగించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పోప్ ఇక లేరన్న సమాచారంతో ఎక్స్ వేదికపై పోస్టు పెట్టిన చంద్రబాబు 'ఆశకు దీపంలా నిలిచిన ఆయన మానవాళిని ప్రేమ, దయతో నడిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, ప్రపంచ కాథలిక్ సమాజానికి, ఆయన లోతైన వారసత్వంతో స్ఫూర్తించిన వారందరికీ హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు.

### పోప్ ఫ్రాన్సిస్ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలి

- మంత్రి నారా లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కరుణ, వినయం, శాంతికి ప్రతీకగా నిలిచిన పోప్... మానవత్వం, ఆధ్యాత్మిక నాయకత్వం, నిబద్ధతతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను స్పృశించారని కొనియాడారు. ఆయన వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సమాజానికి సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్నారు.

## తెలుగుయువత నేత సురేంద్ర మృతి కలిచివేసింది

- మంత్రి నారా లోకేష్ సంతాపం
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా



అమరావతి (చైతన్యరథం): తెలుగు యువత కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి సురేంద్ర ఆకస్మిక మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సురేంద్ర గుండెపోటుకు గురై మరణించడం పట్ల మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆలూరు నియోజక వర్గంలో పార్టీ కార్యక్రమాల్లో సురేంద్ర చురుగ్గా పాల్గొనే వారన్నారు. సురేంద్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

## సీఎం చంద్రబాబు లక్ష్యం మేరకు..

# చకచకా పోలవరం పనులు



- 202 మీటర్లు పూర్తైన డయాఫ్రమ్ వాల్
- ఈ ఏడాది డిసెంబర్‌కు పూర్తి చేస్తాం
- డయాఫ్రమ్ వాల్‌తో సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ పనులు
- 2027 డిసెంబర్‌కు పోలవరం ప్రాజెక్టు కచ్చితంగా పూర్తి చేస్తాం
- మీడియాతో జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

రాజమహేంద్రవరం: సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ కు సంబంధించి ఇప్పటివరకు 202 మీటర్ల నిర్మాణం పూర్తయినట్లు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడారు. డయాఫ్రం వాల్ జగన్ పాలనలో విధ్వంసానికి గురికాగా నేడు కూటమి ప్రభుత్వంలో పునర్ నిర్మాణం దశగా పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. కొత్తగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులను రూ.990 కోట్లతో ఈ ఏడాది జనవరి 18న మొదలుపెట్టామని తెలిపారు. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ పనులు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 30 కల్లా మూడవ కట్టర్ కూడా అందుబాటులోకి రానుందన్నారు. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా ఎగువ కాపర్ డ్యామును బలోపేతం చేయడానికి బట్రస్ డ్యాం మే నెలకల్లా పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల చెప్పారు.

అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైసీపీ నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ పాలనలో విధ్వంసం చేశారు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రం వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాన్ని ఏప్రిల్ నెలలో మొదలుపెట్టామని మంత్రి తెలిపారు. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30 లోగా మొదలు పెట్టేలా సీఎం చంద్రబాబు నిర్దేశించిన ప్రణాళికలను అమలు చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు ఇటీవల జరిపిన రివ్యూలో 2027 లో గోదావరి పుష్కరాలు ఉన్నందున ఆ ఏడాది జూన్ కల్లా పూర్తయ్యేలా చూడాలని చెప్పారని, సాధ్యమైనంత వరకు అప్పట్లోగా పూర్తయ్యేలా పనులను వేగవంతం చేస్తామని, లేనిపక్షంలో అనుకున్న లక్ష్యానికి 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామన్నారు.

గత జగన్ ప్రభుత్వంలో పోలవరం లెఫ్ట్ కెనాల్‌కు అర బస్తా సిమెంట్ గాని, రూపాయి పనికి గానీ నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం రూ.1200 కోట్లతో టెండర్లు పిలవడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గోదావరి వరద జలాలు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు, తరలిస్తామని, తద్వారా ఉత్తరాంధ్రకు సాగు, తాగు అందుతుందన్నారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం 16,347 టీచర్ పోస్టుల భర్తీ

- అత్యధికంగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది టీడీపీ ప్రభుత్వాలే
- కూటమి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సముచిత స్థానం
- మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టిన చరిత్ర వైసీపీది
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి (చైతన్యరథం): ఎన్నికల హామీల్లో భాగంగా యువతకు ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీచేస్తున్నట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఘనత కేవలం తెలుగుదేశంపార్టీ ప్రభుత్వాలకు మాత్రమే దక్కుతుందని మంత్రి స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రిసోమవారం ప్రారంభించారు. సవిటిపాలెం గ్రామంలో రూ. 10లక్షలతో ఎన్టీఆర్ పార్కును, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రూ. 30లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్ల అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖ నిధులతోపాటు, కొందరు దాతల సాకారంతో సుమారు రూ. 78.17 లక్షలతో స్థానికంగా ఉన్న పాఠశాలలో 6 తరగతి గదులను ప్రారంభించినట్లు చెప్పారు.

కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా పెట్టిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిని అవమానించి ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేసారని మంత్రి పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా వ్యవస్థసరికొత్త రూపుదిద్దుకుంటోందని మంత్రి గొట్టిపాటి స్పష్టంచేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా వ్యవస్థ బలోపేతానికి అవసరమైన విధంగా నిధులు కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. ఈ కారణంగా పాఠశాలల్లో డ్రాపౌట్ల సంఖ్య పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో మాత్రమే కాకుండా సిఎస్ఆర్ నిధులను కూడా సమర్థవంతంగా వినియోగించుకొని అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. అంతేకాకుండా ఇటీవల కాలంలోనే దివ్యాంగులకు సుమారు 41పైగా స్కూటీలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ 4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్ పరిమి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి హాజరయ్యారు. ఉపాధ్యాయునిగా కోటేశ్వరరావు విశేష సేవలు అందించినట్లు మంత్రి తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఎంతో మందికి ఆయన ఆదర్శం అని చెప్పారు.

# దుర్యోధనుడికి లోకమంతా దుర్మార్గంగానే కనబడుతుంది!

20.4.2025న వర్ధెల్లి మురళి సాక్షిలో పాచిపాటనే పాడారు. ఆయనకు దుర్యోధనుని పాలనలో ద్రౌపది వలువలు వలిచిన సీను మంచిగా కనిపించింది. ధర్మరాజు పాలనంతా మురళికి దుర్మార్గంగా కనిపిస్తున్నది.

## విశాఖ కార్పొరేషన్ అవిశ్వాసంపై నీతి బోధనలా?

జగన్ పాలనలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల హింస కనపడదా? అవి అసలు ఎన్నికలేనా? మీ బంగారం మంచిదైతే ఎవరూ ఏమీ చేయలేరుకదా!

### పంచాయితీ ఎన్నికల్లో జగన్ ముఠా అక్రమాలు

| | | |
|---|---|---|
| 1. | బలవంతపు నామినేషన్ల ఉపసంహరణ | 1045 |
| 2. | ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు | 182 |
| 3. | దాడులు | 160 |
| 4. | కిడ్నాప్‌లు | 48 |
| 5. | ఆస్తుల విధ్వంసం | 118 |
| 6. | హత్యా యత్నాలు | 48 |
| 7. | హత్యలు | 03 |
| 8. | పుంగనూరులో 85 పంచాయితీలకు ఏకగ్రీవాలు | 85 |
| 9. | మాచర్లలో 77 పంచాయితీలకు ఏకగ్రీవాలు | 74 |
| 10. | పులివెందులలో 108 పంచాయతీలకు ఏకగ్రీవాలు | 90 |

పై దుర్మార్గాలు విశాఖలో కనపడలేదు కదా మురుళిగారు?

## విమానయానం డీలాపడింది జగన్ పాలనలోనే

–చంద్రబాబు పాలనలో 2018–19లో వివిధ దేశాలనుంచి రాష్ట్రానికి 1,21,630మంది రాకపోకలు సాగించారు. 2023–24 జగన్ పాలనలో ఈ సంఖ్య 66,192కు పడిపోయింది. అంటే సుమారు 45 శాతానికి పైగా ప్రయాణీకులు తగ్గిపోయారు. దీంతో ట్యాక్సీలు, హోటళ్లవంటి వ్యాపారాలు, వృత్తులు దెబ్బతిన్నాయి. విజయవాడ నుంచి విశాఖకు ఎయిర్ ఇండియా షెడ్యూల్‌లో మార్పులవల్ల తాత్కాలికంగా సర్వీసులు నిలిపివేయడం జరిగింది. 2024–25 చంద్రబాబు నేటి పాలనలో విమాన ప్రయాణీకుల సంఖ్య 10 లక్షలకు పెరిగింది. 2014–19లో వయోబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి చంద్రబాబు ప్రభుత్వం సింగపూర్, మలేషియా, కడప, ఓర్వకల్‌లాంటి ప్రాంతాలకు విమాన సర్వీసులు నడపగా.. జగన్ దాన్ని రద్దు చేసి ప్రయాణీకుల రాకపోకలకు దెబ్బకొట్టారు. జగన్ తనకు రెండు హెలికాప్టర్లు అందుబాటులో పెట్టుకున్నాడు.

## లక్షలాది ఎకరాల భూముల్ని కొట్టేసింది జగన్ ముఠానే

12వేల ఉద్యోగాలు కల్పించే టీసీఎస్‌కు చంద్రబాబు ప్రభుత్వం 21 ఎకరాలు కేటాయించడాన్ని వర్ధెల్లి మురళి స్కాంగా చిత్రీకరిస్తున్నారు. అలాగే ఉర్సా డేటా సెంటర్‌కు 60 ఎకరాలు కేటాయించడంపైన దుమ్మెత్తిపోస్తున్నారు. కియా కార్ల పరిశ్రమకు చంద్రబాబు రాయితీలు ఇచ్చినప్పుడు కూడ జగన్ బృందం నిందలు వేసింది. 2017లో కియాకు అనుమతిస్తే 2019 నాటికే కార్ల ఉత్పత్తి ప్రారంభించింది. 2024 నాటికి 12 లక్షల కార్లు ఉత్పత్తి చేసింది. అందులో 18 వేలమందికి ఉపాధి లభించింది. కియా పరిశ్రమ రాకముందు ఆ ప్రాంతంలోని రైతుల భూమి ఎకరం విలువ రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల లోపు ఉండేది. నేడు కియా పరిశ్రమకు 50 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఎకరం భూమి ధర రూ.50 లక్షల నుండి రూ.కోటి వరకూ పలుకుతోంది. కియా పరిశ్రమ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, స్థానిక సంస్థలకు వివిధ రకాల పన్నుల ద్వారా రూ.10 వేల కోట్లు చెల్లించింది. కియా రాయితీలపై నాడు విమర్శలు చేసిన జగన్ ముఠాకు నేడు చెంపలేసుకోగల నిజాయితీ ఉందా? గతంలో సైబరాబాద్‌లో మైండ్ స్పేస్‌కు స్థలం కేటాయించినప్పుడు కూడా వైఎస్ కోటరీ ఇలానే చంద్రబాబుపై నిందలు వేశారు. సైబరాబాద్‌లో వందల ఎకరాలు మాత్రమే పరిశ్రమలకు కేటాయిస్తే.. అవి 30 లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించాయి. మరి జగన్, ఆయన తండ్రి లక్షల ఎకరాలు కేటాయించారు. వాటివల్ల జగన్ కుటుంబం లాభపడిందే తప్ప ప్రజలు, ప్రభుత్వం లాభపడలేదు. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు పార్థసారథి రెడ్డికి వైఎస్ ప్రభుత్వం 8 వేల ఎకరాలు కేటాయించింది. అందుకు ఆయన సాక్షి మీడియాకు వందల కోట్లు ఇచ్చారు. అనంతపూర్ జిల్లాకు లేపాక్షి నాలెడ్జ్ హబ్‌వల్ల ఒక్క ఉద్యోగం రాలేదు. అలాగే జగన్ ప్రభుత్వం 2022 ఫిబ్రవరి 3న హైదరాబాద్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌లో పుల్లారెడ్డి స్వీట్స్ బిల్డింగ్ అడ్రస్‌లో ఇండోసోల్ కంపెనీని జగన్ సన్నిహితుడు ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి రిజిష్టర్ చేశారు. ఆ కంపెనీ పెయిడప్ క్యాపిటల్ రూ.లక్ష మాత్రమే. అప్పటి వరకు ఇండోసోల్ ఎలాంటి ప్రాజెక్టుల్ని నిర్వహించింది లేదు. ఈ కొత్త కంపెనీ పెట్టిన ఆరు నెలలకు అంటే సెప్టెంబర్ 5, 2022న జగన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్ఐపిబి 7,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను ఇచ్చింది వాస్తవం కాదా? ఇండోసోల్‌కు గతంలో అనుమతించిన 5,148 ఎకరాల కేటాయింపులకు అదనంగా మరో 3,200 ఎకరాల సేకరణకు జగన్ ప్రభుత్వం అంగీకరించింది నిజం కాదా? ఇండోసోల్‌కు 50 వేల కోట్లు వివిధ రాయితీల క్రింద మంజూరు చేశారు. అలాగే విశాఖలో రూ.15 లక్షలకే 15 ఎకరాలు శారదా పీఠానికి కట్టబెట్టారు. వైసీపీ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ కుటుంబ ఎన్‌సీసీ కంపెనీకి 97 ఎకరాలు కట్టబెట్టారు. జగన్ సోదరుడు అనిల్‌రెడ్డి బినామీగా కార్తికవనం (రాడిసన్ హోటల్), బేపార్క్, రామానాయుడు స్టూడియోలో 15 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం. సొంతానికి వేల ఎకరాలు కొట్టేసిన వారి తరపున వర్ధెల్లి మురళి చేసే వాదనలు చూసి ఎవరైనా నవ్వక మానరు. 12 వేల ఉద్యోగాలు కల్పించబోతున్న టిసీఎస్‌కు కొద్దిపాటి భూములు కేటాయిస్తే దానిపై దుష్ప్రచారం చేస్తే నమ్మడానికి ఆంధ్రులేమీ అమాయకులు కాదు.

- తమకంటిలో దూలాలు పెట్టుకొని ఎదుటివారి కంట్లో నలుసులు వెతుకుతున్న జగన్ ముఠా
- జగన్ పాలనలో విషపూరిత మద్యంతాగి 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనమయ్యింది నిజం
- లిక్కర్ స్కాంలో లక్ష కోట్లు కొల్లగొట్టిన జగన్ కోటరీ
- పోలవరం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించింది జగన్ ప్రభుత్వమే
- నాడు సైబరాబాద్‌పై నిందలు - నేడు అమరావతిపై విద్వేష దాడి
- నాడు కియా రాయితీలపై నిందలు - నేడు టీసీఎస్ భూకేటాయింపులపై అపవాదులు
- ఐదు లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని కబ్జాలు చేసిన జగన్ ముఠా
- సూపర్ సిక్స్ అమలు చేసేది ఖాయం -వైకాపా దివాళా తీసేది నిజం
- నవరత్నాల్ని నవ మోసాలు చేసిన జగన్ పాలన
- పింఛన్లు మొదటి ఏడాదిలో జగన్ రూ.250 పెంచగా... చంద్రన్న రూ.1000 పెంచారు.
- మెగా డిఎస్సీ హామీపై జగన్ మొండిచేయి చూపగా.. లోకేష్ మొదటి ఏడాదే నోటిఫికేషన్ ఇచ్చారు
- జగన్ పాలనలో విషపూరిత మద్యం క్వార్టర్ రూ.180.. చంద్రన్న పాలనలో నాణ్యమైన మద్యం రూ.99
- నాడు శాండ్ మాఫియాతో 40 లక్షల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేదు -నేడు ఉచిత ఇసుకతో కళకళ

## అవినీతి సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి అబద్ధాల కుతంత్రం-19

## మద్యపానం నిషేధిస్తామని ఆచరణ యోగ్యంకాని హామీలిచ్చింది జగనే

మద్యపాన నిషేదం, సీపీఎస్ రద్దులాంటి ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి మోసం చేసింది జగనే. మద్య నిషేధం చేయకపోగా రూ.60 ఉన్న క్వార్టర్ మద్యం ధర రూ.180కి పెంచి పేదల సంపాదన లక్ష కోట్లు కొల్లగొట్టారు. పైగా విషపూరిత మద్యంపోసి 35 లక్షలమంది పేదల ఆరోగ్యం నాశనం చేశారు. 4 లక్షల బెల్టు షాపులు పెట్టించారు. ఇలా 85 శాతం హామీలకు ఎగనామం పెట్టింది జగన్ ప్రభుత్వమే. అమ్మఒడికి రూ.13 వేలిచ్చి నాన్న బుడ్డిలోంచి రూ.లక్ష కొట్టేసి నవరత్నాల్ని నవ మోసాలు చేశారు.

చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ తప్పక అమలు చేస్తోంది. జగన్ మొదటి ఏడాది పింఛన్లు రూ.250లు మాత్రమే పెంచగా.. చంద్రన్న ప్రభుత్వం రూ.1,000లు పెంచారు. జగన్ ఒక్క డిఎస్సీ కూడా జరపలేదు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 16,347 ఉపాధ్యాయ నియామకాలకు చంద్రన్న జన్మదిన కానుకగా ఏప్రిల్ 20న డిఎస్సీకి షెడ్యూల్ ప్రకటించారు. మత్స్యకారుల వేట నిషేధ భృతి జగన్ రూ.10 వేలు ఇవ్వగా... చంద్రబాబు ఈనెల 26న రూ.20 వేలు ఇవ్వబోతున్నారు. అమ్మఒడికి జగన్ ఒక్కరికి రూ.13 వేలు ఇవ్వగా, చంద్రన్న ఇద్దరికి రూ.30 వేలు ఇవ్వబోతున్నారు. రైతు భరోసాకు జగన్ రాష్ట్ర నిధుల నుండి రూ.7,500లు ఇవ్వగా.. చంద్రబాబు అన్నదాత సుఖీభవకు రూ.14 వేలు జులైలోపు ఇవ్వబోతున్నారు. కోటిమంది మహిళలకు ఉచిత గ్యాస్ ఇచ్చారు. ఇలా 10 నెలల్లోనే 50 శాతానికి పైగా హామీల్ని కూటమి ప్రభుత్వం అమలు చేసింది. సూపర్ సిక్స్‌పై సాక్షి మీడియా చేసేది ఒట్టి అబద్ధపు ప్రచారమే.

## విజన్ 2020ని 420అని హేళన చేసిన జగన్ తండ్రి కోటరీ ఏమైంది?

విజన్ 2020 నిజమై సైబరాబాద్‌లో ఉమ్మడి ఏపీలోని 294 నియోజకవర్గాల వారికి 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. విజన్ 2020 వల్లే చంద్రన్న 15 వేల మెగావాట్లు విద్యుదుత్పత్తి ప్లాంట్లు స్థాపించారు. ఇందువల్ల రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతున్నాము. గృహాలకు, వ్యాపారులకు, పరిశ్రమలకు కోతలులేని కరెంట్ ఇవ్వగలుగుతున్నాం. ఇలా రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిజమై ప్రజల ముందున్నవి.

అలానే స్వర్ణాంధ్ర విజన్ 2047 విజయవంతమౌతుంది. కొన్ని గృహాలకే జగన్‌లా బోరు నీళ్లు కాకుండా.. నదీ జలాలతో ప్రతి ఇంటికి చంద్రన్న కుళాయి నీరు ఇవ్వబోతున్నారు. పోర్టులు, షిప్పింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, తిరుపతి.. అమరావతి.. విశాఖ గ్రోత్ సెంటర్లుగా విరాజిల్లుతాయి. పర్యాటకం పెరుగుతుంది. నాలెడ్జ్ ఎకానమీ, క్వాంటమ్ వ్యాలీని వాగాడంబరం అన్న వర్ధెల్లి మురళి చెంపలేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. విజన్ 2020ని 420 అన్నవాళ్లే నేడు కోర్టుల్లో 420లుగా నిలబడుతున్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047పై నోరు పారేసుకుంటున్న వారు కూడ భవిష్యత్తులో నవ్వులపాలు కాక తప్పదు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధిస్తాం. తెలుగు వారు అగ్రస్థానం పొందాలంటే జగన్ ముఠా అబద్ధాల ప్రచారాన్ని ఎండగట్టాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉంటుంది.

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలి
- ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాలి
- పర్యటనకు వచ్చేవారికి ఆహారం, తాగునీటి ఏర్పాట్లలో రాజీపడొద్దు
- సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపర్చాలి
- లోటుపాట్లు ఉంటే తక్షణం సరిచేసుకోవాలి
- ఈ నెల 29 లోగా మొత్తం ఏర్పాట్లు పూర్తికావాలి
- అధికారులతో సమీక్షలో మంత్రుల బృందం ఆదేశాలు
- పాల్గొన్న మంత్రులు పయ్యావుల, నారాయణ, నాదెండ్ల
- సమావేశానికి హాజరైన సీఎస్ విజయానంద్, నోడల్ అధికారి వీరపాండ్యన్, ఉన్నతాధికారులు



విజయవాడ (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనతో రాజధాని అమరావతి నిర్మాణ పనులు మరింత ఊపందుకుంటాయని మంత్రులు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. మే 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధాని అమరావతిపనుల పునః ప్రారంభించేందుకు రానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం విజయవాడలోని జలవనరుల శాఖ రైతు శిక్షణ కేంద్రంలో సంబంధిత శాఖల అధికారులతో మంత్రుల బృందం సమావేశమై ఏర్పాట్లను సమీక్షించింది. సమీక్షలో మంత్రుల బృందం సభ్యులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలకశాఖ మంత్రి పీ నారాయణ, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వచ్చే వారందరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో ముఖ్యంగా ఆహారం, తాగునీరు వంటి వసతుల కల్పనలో ఎంత మాత్రం రాజీ పడరాదని స్పష్టం చేశారు. ప్రధాని సభా ప్రాంగణానికి చేరుకునే రహదారులను మెరుగుపరచాలని ఆదేశించారు.

మంత్రి పీ నారాయణ మాట్లాడుతూ ప్రధాని పర్యటన రోజు ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలని పోలీస్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం రాజీ పడవద్దని స్పష్టం చేశారు. చాలా వరకూ గ్రామీణ రహదారులు ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గతంలో చిలకలూరిపేట, విశాఖపట్నంలో ప్రధాని పర్యటన సందర్భంగా జరిగిన చిన్న పొరపాట్లు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రధాని సభను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ఇప్పటికి ఖరారైన తాత్కాలిక కార్యక్రమం ప్రకారం మే 2వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయం సమీపంలోని హెలీప్యాడ్ కు చేరుకుని అక్కడ నుండి రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక వైపున గల ప్రధాన వేదిక వద్దకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విధులు కేటాయించిన అధికారులు వారి బృందాలతో కలిసి ఆయా పనులు సక్రమంగా జరిగేలా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు, ఇతర వివిధమైన సమస్యలున్నా నోడల్ అధికారి వీరపాండ్యన్‌తో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించుకోవాలని చెప్పారు.

ప్రధానమంత్రి కార్యక్రమాల పర్యవేక్షణ నోడల్ అధికారి వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రధాని పర్యటన ఏర్పాట్లను వివరిస్తూ ఇప్పటికి ఖరారైన కార్యక్రమం ప్రకారం రాష్ట్ర సచివాలయం వద్ద గల హెలీప్యాడ్‌కు మే 2 వ తేదీ మధ్యాహ్నం 3.20 గంటలకు చేరుకున్న ప్రధాని మోదీ...అక్కడ నుండి ప్రధాన వేదిక వరకు సుమారు 1.2 కి.మీల పొడవునా రోడ్డు షో నిర్వహిస్తారని వివరించారు. రోడ్డుషోలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. అంతేగాక సాంస్కృతిక బృందాలు ప్రదర్శన ద్వారా ప్రధానికి స్వాగతం పలుకుతారని పేర్కొన్నారు. 3.35గంటలకు సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అమరావతి పెవిలియన్‌కు ప్రధాని చేరుకుంటారని, తదుపరి 3.45 గంటలకు కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని వివరించారు. సాయంత్రం 5గంటల ప్రాంతంలో ప్రధాని హెలీప్యాడ్‌కు చేరుకుని హెలికాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని విమానంలో ఢిల్లీ బయలుదేరి వెళతారని అన్నారు. మొత్తం మీద సుమారు రెండు గంటల పాటు సాగే ప్రధాని పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

10 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి అక్కడ తాగునీరు, తదితర ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వీవీఐపీలకు కరకట్ట, సీడ్ యాక్సిస్ రోడ్లను ప్రత్యేకంగా కేటాయిస్తున్నామని తెలిపారు. అంతేగాక సామాన్య ప్రజలు సభ ప్రాంగణానికి చేరుకునేందుకు వీలుగా విజయవాడ నుండి మరో రెండు రూట్లు, గుంటూరు నుండి నాలుగు రూట్లను, మరికొన్ని తాత్కాలిక రూట్లను కూడా ట్రాఫిక్‌కు అంతరాయాలు లేని విధంగా తీర్చిదిద్దనున్నట్టు పేర్కొన్నారు. ఆయా రోడ్లన్నీ గుంతల రహితంగా తీర్చి దిద్దాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆయా రోడ్లపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించే వివిధ ప్రాంతాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. వివిధ జిల్లాల నుండి సభకు తీసుకువచ్చే వారందరికీ అల్పాహారం, తాగునీరు, మజ్జిగ, పండ్లు, భోజనం వంటివి పంపిణీ చేయాలని సంబంధిత ఇన్చార్జులకు సూచించారు. ఈ విషయంలో రాజీ పడవద్దని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చుసుకోవాలన్నారు. ఈనెల 29 సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని ఆయా అధికారులకు చెప్పారు. 30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పీజీ రిహార్సల్స్ ఉంటాయని తెలిపారు. ఏర్పాట్లకు సంబంధించి ఆయా అధికారులకు కేటాయించిన పనులను వారి బృందాలతో సక్రమంగా జరిగేలా చూసుకోవాలన్నారు. ప్రతి రోజూ పర్యటించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు. అంతేగాక ఏర్పాట్లకు సంబంధించి ప్రతి రోజూ సాయంత్రం 4గంటలకు రోజువారీ నివేదికను సమర్పించాలని ఆయా శాఖల అధికారులను వీరపాండ్యన్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జీఏడీ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సీఆర్‌డీఏ కమిషనర్ కే కన్నబాబు, అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్ మదుసూధన్ రెడ్డి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు లక్ష్మీశా, బాలాజీ, నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## సింగపూర్‌లో సీఎం చంద్రబాబు

# జన్మదిన వేడుకలు

- హాజరైన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా
- జూమ్ కాల్ ద్వారా పాల్గొన్న ఎంపీ శ్రీభరత్




సింగపూర్ (చైతన్యరథం): టీడీపీ ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ హాజరు కాగా, విశాఖ ఎంపీ శ్రీభరత్ జూమ్ కాల్ ద్వారా పాల్గొని తన సందేశాన్ని ఇచ్చారు. గత పదేళ్లుగా తెలుగుదేశం ఫోరం సింగపూర్ నిర్వహించిన కార్యక్రమాలను ఇద్దరు నేతలు అభినందించారు. ప్రజా ప్రతినిధులుగా తమ అనుభవాలను తెలుగు దేశం ఫోరం సభ్యులతో పంచుకున్నారు. చంద్రబాబు కార్యదక్షతను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. 90 మంది పైగా సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై సీఎం చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

---

# కసిరెడ్డి ఆటకట్టు!

- శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు
- దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డి
- ఎయిర్‌పోర్ట్‌లో కాపుకాసి పట్టుకున్న పోలీసులు



హైదరాబాద్ (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి)ని ఏపీ సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. సిట్ అధికారులు ఇప్పటికే మూడు సార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. రాజ్ కసిరెడ్డి విచారణకు హాజరు కాలేదు.

దీంతో గత కొద్దిరోజుల నుంచి సిట్ బృందాలు రాజ్ కసిరెడ్డి కోసం వెతుకుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారులు పక్కా సమాచారంతో సోమవారం ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. దుబాయ్ నుంచి హైదరాబాద్ వచ్చిన రాజ్ కసిరెడ్డిని ఎయిర్‌పోర్ట్‌లో కాపు కాసిన సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో రాజ్ కసిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు సమ్మతించలేదు.

తదుపరి విచారణను వారం రోజులపాటు వాయిదా వేసింది. ఈ క్రమంలో మంగళవారం తాను విచారణకు హాజరవుతానని రాజ్ కసిరెడ్డి సోమవారం మధ్యాహ్నం ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల సమయంలో సిట్ విచారణకు హాజరుకావాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అంతలోనే అతడిని ఏపీ సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# మెగా డీఎస్సీతో ఉద్యోగాల పండుగ!

- నాడు జగన్‌రెడ్డి దగా డీఎస్సీ
- ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయని జగన్
- 2014-19 మధ్య రెండు డీఎస్సీలతో 18 వేల ఉద్యోగాలు ఇచ్చిన చంద్రబాబు
- ఐదేళ్ల వైసీపీ పాలన టీచర్లకు నరకమే
- నేడు కూటమి ప్రభుత్వ మెగా డీఎస్సీపై జగన్‌రెడ్డి అక్కసు
- నీలి మీడియా సాక్షిలో అసత్య కథనాలతో దుష్ప్రచారం

అమరావతి (చైతన్యరథం): నాడు మెగా డీఎస్సీ అంటూ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను దగా చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వం 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసి ఉద్యోగాల పండుగ తెచ్చింది. ఐదేళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థ జగన్ రెడ్డి.. నేడు కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై మాత్రం అవినీతి పత్రిక సాక్షిలో అసత్య, నిరాధార కథనాలతో అక్కసు వెళ్లగక్కుతున్నాడు. జగన్ రెడ్డి మోసాలు, మాయలు, అబద్ధాలు గ్రహించిన జనం ఎన్నికల్లో చావుదెబ్బ కొట్టినా.. తన వైఖరి మార్చుకోకుండా ఇప్పటికీ అలవాటయిన దుష్ప్రచారంతో విషం చిమ్ముతున్నాడు. వాస్తవానికి ఉమ్మడి రాష్ట్రం నుంచి ఏపీలో క్రమం తప్పకుండా డీఎస్సీ నోటిఫికేషన్‌లు ప్రకటించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వాలే. జగన్ రెడ్డి ఎంతగా అవాస్తవ కథనాలతో మసిపూసి మారేడుకాయ చేయాలని చూసినా ఈ వాస్తవాన్ని మాత్రం కప్పిపుచ్చలేరు.

ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ పోస్టుల ద్వారా ఎంపికైన అభ్యర్థులను వచ్చే విద్యా సంవత్సరానికి పోస్టింగులు కూడా ఇవ్వనుంది.

**పోస్టుల విభజన:**

సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ): 6,371, స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఏ): 7,725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ): 1,781, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ): 286, ప్రిన్సిపాళ్లు: 52, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (పీఈటీ): 132.

**ఉమ్మడి జిల్లాల వారీగా పోస్టుల వివరాలు:**

శ్రీకాకుళం: 543, విజయనగరం: 583, విశాఖపట్నం: 1,134, తూర్పుగోదావరి: 1,346, పశ్చిమ గోదావరి: 1,067, కృష్ణా: 1,213, గుంటూరు: 1,159, ప్రకాశం: 672, నెల్లూరు: 673, చిత్తూరు: 1,478, కడప: 709, అనంతపురం: 811, కర్నూలు: 2,678

అదనంగా, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, బీసీ, గిరిజన పాఠశాలల్లో 2,281 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతేకాకుండా డీఎస్సీ ద్వారా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల భర్తీకి జీవో కూడా విడుదల చేశారు. అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిని జులై ఒకటో తేదీ నాటికి 44ఏళ్లుగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 49ఏళ్లు, దివ్యాంగ అభ్యర్థులకు 54ఏళ్లుగా నిర్ణయించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు విడుదల చేసిన డీఎస్సీ-2024కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా కూటమి ప్రభుత్వం కల్పించింది.

**2014-2019 మధ్య..**

విభజిత ఏపీలో 2014-19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం 2 డీఎస్సీలు జరిపి 18వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రి హోదాలో దాదాపు 11 డీఎస్సీలు జరిపి 1,96,000 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారు. ఇప్పుడు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల్లో అధిక భాగం ఆయన హయాంలో ఉద్యోగాలు పొందినవారే.

**జగన్మోహన్ రెడ్డి దగా డీఎస్సీ**

2019 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 2 లక్షల 30 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టీచర్ పోస్టులు 23 వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని మెగా డీఎస్సీ ఇస్తానని యువతకు హామీ ఇచ్చి అధికారం చేపట్టిన జగన్ రెడ్డి 4 ఏళ్ల 9 నెలల తరువాత 2024 ఎన్నికలకు సరిగ్గా 2 నెలల ముందు కేవలం 6,100 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులను మోసం చేశాడు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే తన నిజ స్వరూపం బయటపెట్టాడు. 2014-2019 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రెండుసార్లు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే 2019-2024 మధ్య జగన్ ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవటం సిగ్గు పడాల్సిన విషయం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతి ఏడాది డీఎస్సీ అని నమ్మించి, అధికారం చేతుల్లో ఉన్నప్పుడు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించకుండా మెగా, జంబో, మినీ డీఎస్సీ అని కాలం గడిపేసిన దగాకోరు జగన్ రెడ్డి. టెట్, డీఎస్సీ కలిపి నోటిఫికేషన్ ఇచ్చి అభ్యర్థులను గందరగోళానికి గురి చేసిన ఘనత కూడా జగన్ రెడ్డిదే. నోటిఫికేషన్ ఇచ్చిన 30 రోజుల్లోనే పరీక్షలు పెట్టడానికి షెడ్యూల్ రూపొందించిన తుగ్లక్ దేశంలో ఎవరైనా ఉన్నాడు అంటే కేవలం జగన్ రెడ్డి మాత్రమే. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం నాణ్యమైన విద్యలో రాష్ట్రాన్ని 3వ స్థానం నుంచి 19వ స్థానానికి దిగజార్చాడు. 2013లోనే రద్దు చేసిన అప్రెంటీస్ విధానాన్ని కూడా జగన్ రెడ్డి పునరుద్ధరించాడు. అంటే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లకు రెండేళ్లపాటు పే స్కేలు అమలుచేయకుండా, గౌరవ వేతనంతో సరిపెట్టేలా ప్లాన్ చేసిన దగాకోరు జగన్ రెడ్డి.

## టీచర్లపై కత్తికట్టినట్లుగా..

ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ టీచర్లపై జగన్ రెడ్డి కత్తికట్టినట్లుగా వ్యవహరించాడు. రాష్ట్ర వ్యాప్తంగా 1,69,642 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులపై దారుణంగా కక్ష సాధింపులకు దిగాడు. పీఆర్సీ సాధన కోసం విజయవాడలో బీఆర్టీఎస్ రోడ్డు ముట్టడికి ప్రయత్నించిన ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించాడు. గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న గురువులను మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టించాడు. మరుగుదొడ్లను కడిగించాడు. సిఫార్సు బదిలీల పేరుతో వైసీపీ నేతలు రూ.50 కోట్లు అక్రమంగా లాగేసుకున్నారు.

ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను కావాలని తప్పించే ప్రయత్నం చేసి విఫలమయ్యాడు. పని వేళల్లో కాకుండా రాత్రి సమయంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి నోట్ పుస్తకాలు తనిఖీలు చేయాలని టీచర్లను హింసకు గురి చేశాడు. ఆన్‌లైన్ లోనూ నోటు పుస్తకాలు తనిఖీ చేయాలంటూ టీచర్లపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చాడు. పాఠశాలల్లో 27 అంశాలు పరిశీలించాలంటూ ముప్పుతిప్పలు పెట్టాడు. మధ్యాహ్న భోజన పథకం, నాడు నేడు పనుల బాధ్యతలను పగబట్టినట్లుగా టీచర్లకు అప్పగించాడు.

ఫోటోలు తీసి, యూప్‌లో అప్ లోడ్ చేయాలనే నిబంధన పెట్టి, ఫోటోలు అప్ లోడ్ కాకపోతే షోకాజ్ నోటీసులు ఇచ్చి వేధింపులకు గురిచేశాడు. నాడు నేడు పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెచ్చి రోగాలబారిన పడేట్లు చేశాడు. కోడిగుడ్లను గుత్తేదారు సకాలంలో ఐకిక సరఫరా చేయని చోట విద్యార్థులకు గుడ్డుపెట్టలేదని ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వేధించాడు. వృత్తిపరంగా ఇన్ని వేధింపులకు గురిచేసి కూడా ఏ ఒక్క నెల కూడా సకాలంలో జీతాలు ఇవ్వకుండా ఆర్థికంగానూ ఉపాధ్యాయులను ముప్పుతిప్పలు పెట్టిన శాడిస్ట్ జగన్‌రెడ్డి.. నేడు కూటమి ప్రభుత్వం జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌పై తన సొంత పత్రిక సాక్షిలో అసత్య కథనాలు వండి వారుస్తూ పైశాచికానందం పొందుతున్నాడు.

## రేపు టెన్త్ ఫలితాలు విడుదల

అమరావతి (చైతన్యరథం): పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 23న బుధవారం ఉదయం 10గంటలకు ఈ ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ ఫలితాలను సైతం విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ ఫలితాలను https://bse.ap.gov.in, https://apopenschool ap.gov.in ద్వారా తెలుసుకోవచ్చు. మనమిత్రలో.. అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్లోని వాట్సాప్లో 9552300009 నంబర్‌కు Hi అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై SSC పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ఫలితాల పీడీఎఫ్ కాపీని పొందవచ్చు. అలాగే, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల లాగిన్ల ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. లీప్ యాప్ ద్వారా.. మొబైల్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్ల ద్వారా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 6,19,275 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరయ్యారు. పదో తరగతి పబ్లిక్ పరీక్ష పత్రాల మూల్యాంకనం మొత్తం 26 జిల్లాల్లో ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభమై.. ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. మార్కులను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసే ప్రక్రియ కూడా ముగిసింది. దీంతో ఫలితాల విడుదలకు ప్రభుత్వ రంగం సిద్ధం చేసింది.

## అంగన్‌వాడీలు చంద్రన్న మానస పుత్రికలు

- వారికి గ్రాట్యుటీ పెంపు హర్షణీయం
- ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేరుస్తుంది
- జగన్ పాలనలో వారిని మోసగించారు
- జీతం కోసం నాడు రోడ్డెక్కే పరిస్థితులు
- కేంద్రాలకు నాసిరకం ఆహారం, కోడిగుడ్లు
- అంగన్వాడీ, డ్వాక్రా కమిటీ అధ్యక్షురాలు సునీత



మంగళగిరి(చైతన్యరథం): అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ పెంపుపై టీడీపీ అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడీలు చంద్రన్న మానస పుత్రికలని.. వారి సంక్షేమం, అంగన్‌వాడీ కేంద్రాల అభి వృద్ధికి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత దుర్మార్గ ప్రభుత్వంలో నేడు అంగన్‌వాడీలు రోడ్డెక్కాల్సిన పరిస్థితి లేదని..అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మూడు హామీలు అమలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద తోసి గ్రాట్యుటీ అమలు చేయకుండా అంగన్‌వాడీలను మోసగించిం దన్నారు. జగన్ పాదయాత్రలో తెలంగాణ కన్నా ఏపీలో జీతాలు ఎక్కువ పెంచుతామని చెప్పి పెంచకుండా మోసం చేశారు. వైసీపీ నేతలు మాటలకే పరిమితం అయితే.. కర్నా టక, గుజరాత్ తరువాత అంగన్వాడీలకు గ్రాట్యుటీని అమలు చేసిన 3వ రాష్ట్రంగా ఏపీ ఉందని గుర్తుచేశారు. నేడు ప్రభుత్వానికి భారమైనా అంగన్‌వాడీలకు ఇచ్చిన మాట మేరకు గ్రాట్యుటీని పెంచిందని తెలిపారు. అలాగే అంగన్వాడీలకు అదనపు యాప్‌ల భారాన్ని తగ్గించిందని చెప్పారు. రూ.4,200 ఉన్న జీతాన్ని రూ.10,500లకు పెంచిన ఘనత చంద్రబాబుదేనని, రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా వారికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. జగన్ తన పాదయాత్రలో 17 వేల అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మిస్తామని దొంగ హామీలు ఇచ్చి ప్రభుత్వం వచ్చాక ఒక్క సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయలేదు. 2014 -2019లో దాదాపు 18,500 సెంటర్లను ఏర్పాటు చేసి 40 లక్షల మందికి లబ్ది చేకూర్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని గుర్తుచేశారు.

## అంగన్‌వాడీలపై జగన్‌రెడ్డి ఉక్కుపాదం

అంగన్వాడీలు తమ సమస్యలపై 45 రోజులుగా రోడ్డెక్కి ధర్నాలు చేస్తుంటే.. నాడు జగన్‌రెడ్డి, ఆ శాఖ మంత్రి కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. అంతేకాకుండా గత పాలనలో అంగన్‌వాడీల్లో నాణ్యతలేని ఆహారం, ముర్రిపోయిన గుడ్లను పంపిణీ చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన ఆహారాన్ని గర్భిణులు, పిల్లలకు అందిస్తోంది. జగన్‌రెడ సాధికార సర్వే పేరుతో వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణలోకి తీసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను కట్ చేశారు. నేడు గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాన్ని రద్దు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకానికి అంగన్‌వాడీలను అర్హులుగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

జగన్‌రెడ్డి పాలనలో ఇచ్చిన ఫోన్లు సరిగ్గా లేక అంగన్‌వాడీలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంటే.. నేడు వారికి మంచి ఫోన్లు ఇచ్చి ఒకే ఒక్క యాప్‌లోనే అన్ని పనులు చేసుకునేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకో వడం సంతోషకరమని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో జీతాల కోసం అంగన్‌వాడీలు ఇబ్బంది పడ్డారు.. నేడు చంద్రబాబు పాలనలో ఒకటో తేదీనే వారు జీతాలు తీసుకుం టున్నారు. అంగన్‌వాడీల అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు ముందుంటారు. అంగన్‌వాడీలు చంద్రన్నకు అండగా ఉండాలని కోరారు.

# సీఎం చంద్రబాబును గుండెల్లో పెట్టుకొని పూజిస్తా

- ప్రజలకు మంచి చేయాలనేదే ఆయన ఏకైక లక్ష్యం
- ఆయనతో కలిసి పనిచేసి, పీ-4లో భాగస్వాములు కావాలి
- అమెరికా ఎన్నారైలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు
- అట్లాంటా స్టేట్ ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



అట్లాంటా (చైతన్యరథం): అమెరికాలోని అట్లాంటా రాష్ట్రంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అట్లాంటా స్టేట్ ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. కమ్మింగ్ ఎన్‌టీఆర్ స్టాట్యూ 2450 మౌంటైన్ రోడ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన వేడుకల్లో పెద్ద ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పనికిమాలిన వ్యక్తులను టార్గెట్ చేయడానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. ప్రజల మంచి కోసం కష్టపడి పనిచేయడమే చంద్రబాబు బలం అన్నారు. ప్రవాసాంధ్రులు చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ 4లో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. ప్రజల మంచి కోసం చంద్రబాబుతో కలిసి పని చేయాలని ఉద్బోధించారు. సీఎం చంద్రబాబు పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రాముఖ్యమైన రోజు అన్నారు. గత ఏడాది పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన చోటే.... చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను తీర్చడానికి ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందు నిలబడుతూ, రాష్ట్ర తలరాతను మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి సీఎం చంద్రబాబు అని కొనియాడారు. ఖండాంతరాలు దాటి పుట్టినరోజు వేడుకలు జరుగుతుండడమే చంద్రబాబు గొప్పతనానికి నిదర్శనం. సమకాలీన రాజకీయాల్లో చంద్రబాబుకు సాటి వచ్చే వ్యక్తి దేశంలో ప్రధాని మోదీ తప్ప మరొకరు లేరు. తెలుగు ప్రజలందరూ రుణపడి ఉండాల్సిన వ్యక్తి చంద్రబాబు. ఉమ్మడి రాష్ట్రంలో ఆధునిక హైదరాబాద్‌ను ఎలా అభివృద్ధి చేశారో అదే విధంగా ప్రపంచ స్థాయిలో అమరావతి లాంటి గొప్ప నగర నిర్మాణాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. మనం చేసే పనులు భవిష్యత్తు తరాలకు ఎలా ఉపయోగపడతాయో అని నిరంతరం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. ఇంకా కొందరిని జైళ్లకు పంపడం లేదేంటి అని మనం ఆలోచిస్తున్నాం. ప్రజలకు ఏం మంచి చేయాలో అనే విషయం గురించే చంద్రబాబు నిరంతరం ఆలోచిస్తారు. ఏ విషయంలోనైనా చట్ట ప్రకారంగానే వ్యవహరించాలనేది చంద్రబాబు ఆలోచన. ఐదేళ్లపాటు ఎందుకూ పనికిరాని వ్యక్తులు చంద్రబాబు గురించి నీచంగా మాట్లాడారు. నేడు అధికారం ఉంది కదా అని వాళ్ళని టార్గెట్ చేయకుండా....చంద్రబాబు ప్రజల కోసం కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం తనకు చేసిన అన్యాయాలను దిగమింగి, రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం, ఇలా ప్రజలకు ఏం కావాలో వాటి కోసమే ఆయన కష్టపడుతున్నారు. ప్రజల మంచి కోసం కష్టపడి పనిచేయడమే చంద్రబాబు బలం. ఎన్టీఆర్ నాకు ఆరాధ్యదైవం అయితే.... చంద్రబాబును గుండెల్లో పెట్టుకొని పూజిస్తాను. ప్రపంచంలో ఉన్న తెలుగువారి అభివృద్ధిని గురించి చంద్రబాబు ఎంతో గర్వంగా చెబుతారు. చంద్రబాబు 2047 విజన్ లో మనందరం భాగస్వామ్యం అవుదాం. నేటి చంద్రబాబు ఆలోచనలే... రేపటి భావితరాల అభ్యున్నతికి వారధులుగా మారుతున్నాయి. చంద్రబాబు విజన్ నుండి పుట్టుకొచ్చిన ఆలోచనలు నేడు దేశం మొత్తం అమలు చేస్తున్నారు. చంద్రబాబు వందేళ్లపాటు ఇదే ఉత్సాహంతో పనిచేసి.. తెలుగు వారందరిని ముందుకు తీసుకెళ్లాలి. ఎన్నారైల



మనసులు తెలిసిన వ్యక్తిగా చెప్తున్నా..మీ ప్రాంతాల్లో ఏ మంచి పని చేయాలన్న నేను మీకు పూర్తిగా సహకరిస్తాను. మీరు చేయాలనుకున్న మంచి పనులు నావిగా భావించి...వాటిని ముందుకు తీసుకెళతానని ఎమ్మెల్యే రాము హామీ ఇచ్చారు.

## ఎన్నారై టీడీపీ యూకే ఆధ్వర్యంలో
# సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు




లండన్ (చైతన్యరథం): ఎన్నారై టీడీపీ యూకే ఆధ్వర్యంలో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు బ్రిటన్‌లో ఘనంగా జరిపారు. బర్మింగ్‌హామ్, కోవెంట్రీ మరియు మిడిల్స్‌బరో వంటి ప్రముఖ నగరాల్లో ఈ కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి.




ఈ వేడుకలలో భాగంగా, చంద్రబాబు నాయకత్వ సామర్థ్యాన్ని, ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్నారై టీడీపీ యూకే సభ్యులు, తెలుగు సమాజం, పలువురు ప్రముఖులు పాల్గొని చంద్రబాబు విజయాలను, సేవలను గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనకు సంఘీభావాన్ని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చంద్రబాబు చేసిన కృషిని ప్రశంసించారు.

## అధునాతన సౌకర్యాలతో
# వసతిగృహాలు

- నవంబరులోపు పూర్తి చేయాలి
- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య
- వారి కోసం ఎంత ఖర్చునైనా భరిస్తాం
- మెరుగైన వసతులపై సీఎం ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): అధునాతన సౌకర్యాలతో నూతన సంక్షేమ వసతిగృహాలు నిర్మించాలని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. హాస్టళ్ల మరమ్మతులు, కొత్త హాస్టళ్ల నిర్మాణంపై అధికారులతో చర్చించారు, డిజైన్లు పరిశీలించి కొన్నింటిని ఎంపిక చేశారు. కొత్తగా నిర్మించే ప్రతి హాస్టల్‌లో రీడింగ్ రూమ్, జిమ్, ఎయిర్ వెంటిలేషన్ తప్పనిసరిగా ఉండాలని, ఈ ఏడాది నవంబర్ లోపు హాస్టళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాల కల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరించేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. అంతకుముందు ఉదయం సచివాలయంలో మంత్రి కుల ధ్రువీకరణ పత్రాల అప్పీళ్లపై హియరింగ్ నిర్వ హించారు. జిల్లాస్థాయి స్క్రూటీని కమిటీ లో సహేతుకమైన, సమగ్రమైన, నిష్పక్షపాత విచారణ చేయాలని సూచించారు. తప్పుడు ధ్రువీకరణాలు పత్రాలు జారీ చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్, ఏపీఎస్ ఐడీసీ ఎండీ దీవెన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి మాతను రక్షించుకుందాం

**- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**



అమరావతి (చైతన్యరథం): మానవాళి సుఖజీవనాభిలాష నానాటికీ పెరుగుతుం డటంతో పర్యవసానంగా నిరంతరం సమతుల్యం కోల్పోతూ ఆరోగ్య క్షీణతకు గురవు తున్న పుడమి తల్లిని రక్షించు కుందామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఆయన సందే శమిచ్చారు. గనుల తవ్వకాలు, అడుగంటుతున్న భూగర్భ జలాలు, కలుషితమవుతున్న నదీ జలాలు, వాయు కాలుష్యం, పర్యావరణ మార్పులు, ఉష్ణోగ్రతలు పెరగడంతో ధరణిమాత ఉనికికి, మానవాళి మనుగడకు పెను సవాళ్లుగా మారుతున్నాయి. ప్రజల్లో చైతన్యాన్ని కల్పించి సమష్టి కృషితో పర్యావరణ పరిరక్షణ ద్వారా భూమాతను, మానవా ళిని కాపాడుకునే దిశగా ఏప్రిల్ 22న 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'(వరల్డ్ ఎర్త్ డే)గా జరుపుకుంటున్నారు. ఈ ఏడాది ప్రపంచ ధరిత్రి దినోత్సవానికి 'మన శక్తి-మన గ్రహం' అన్న ఇతివృత్తాన్ని ఎంపిక చేశారు. పునరుత్పాదక వనరుల ద్వారా 2030 నాటికి విద్యుదుత్పాదనను మూడు రెట్లు పెంచే లక్ష్యం వైపు ప్రపంచ వ్యాప్తంగా ప్రయత్నాల్ని ముమ్మరం చేయడం పట్ల దృష్టి సారించేందుకు దీనిని ఎంపిక చేశారు రేపటి మనుగడ కోసం సుస్థిరాభివృద్ధి విధానాలపై దృష్టి పెట్టి ధరణి మాత మనుగడతో పాటు మానవాళి ఉనికిని కాపాడుకునేందుకు ప్రజలు, ప్రభుత్వాలు పనిచేయాలి. ఈ దిశగా ఈ ఏడాది ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా సమష్టిగా సంకల్పించాలని ఆకాంక్షించారు. ధరణి మాత ఆరోగ్యాన్ని రక్షించుకుందాం-మానవాళి ఉనికిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

# జగన్ పాలనలో టీచర్ల భర్తీ గుండు సున్నా

- **అసత్య ప్రచారాలతో మభ్యపెడుతున్నారు**
- **డీఎస్సీ నోటిఫికేషన్ జీర్ణించుకోలేక దుష్ప్రచారం**
- **1,96,000 పోస్టులు భర్తీ చేసిన ఘనత టీడీపీదే**
- **మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**



మంగళగిరి (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలనలో ఉపాధ్యాయ నియామకాలు "గుండు సున్నా" అని..ఒక్క పోస్టు కూడా భర్తీ కాలేదని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అను రాధ పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమా వేశంలో ఆమె మాట్లాడుతూ జగన్‌రెడ్డి హయాంలోని గత వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా స్పష్టమైన తీర్పు ఇచ్చినా ప్రజలను మభ్యపెడుతూ అబద్ధాలతో రాష్ట్రంలో అనవసర రాద్ధాంతం సృష్టిస్తోందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీ మేరకు 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే దాన్ని జీర్ణించు కోలేని జగన్‌రెడ్డి సోషల్ మీడియాలో ఫేక్ డీఎస్సీ పోస్టుల పేరిట తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అత్యధిక ఉపాధ్యాయ నియామకాలు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని, మొత్తం 1,96,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను అవ మానించారని ఆరోపించారు. గౌరవస్తూ మద్యం దుకాణాల వద్ద కాపలాగా నిలబెట్టారు.. మరుగుదొడ్లు శుభ్రం చేయించారు.. సిఫార్సు బదిలీల పేరుతో రూ.50 కోట్లు అక్రమం గా వసూలు చేశారని తీవ్రంగా విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని సరిగా అమలు చేయలేక ఉపాధ్యాయులపై అనవసర పని ఒత్తిడి తెచ్చారని, ఒక్క నెల కూడా సకాలంలో జీతాలు చెల్లించలేని దుర్మార్గమైన చరిత్ర వైసీపీదని దుయ్యబట్టారు. 1998, 2018, 2019 సంవత్సరాల్లో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు వైసీపీ తప్పుడు ప్రచా రం చేస్తోందని, ఆ సమయంలో అధికారంలో ఎవరున్నారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. వైసీఎం దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ ఎంపీటీసీ, బంధువుల భూకబ్జా

**వారికి అధికారులు సహకరిస్తున్నారు - ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు - అర్జీలు స్వీకరించిన కొనకళ్ల, గొట్టిముక్కల**







మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతు ల స్వీకరణ కార్యక్రమంలో నేతలు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు అర్జీలు స్వీకరించారు. తాను వింజమూరు టీడీపీ యూనిట్ ఇన్‌చార్జిగా ఉన్నానని.. తన ఇంటి స్థలాన్ని గత వైసీపీ పాలనలో ఎంపీటీసీ షేక్ కాలేషా, అతని బంధువులు ఆక్ర మించుకున్నారని నెల్లూరు జిల్లా వింజమూరు మండలానికి చెందిన గురిజాల వాసు ఫిర్యాదు చేశారు. 2014-19 టీడీపీ ప్రభుత్వంలో స్థలం మంజూరు చేయగా తాము బేస్ మట్టం వరకు ఇంటిని నిర్మించుకున్నామని తెలిపారు. ఆ స్థలాన్ని వైసీపీ నేతలకు కట్టబెట్టాలని తహసీల్దారు ప్రయత్నించగా లోకాయుక్తకు వెళ్లగా అధికారులు తప్పుడు నివేదికలు పంపారని తెలిపారు. తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు.

తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన బావ వలి తమ వద్ద రూ.10 లక్షలకు పైగా తీసుకుని మోసం చేశాడని నంద్యాల జిల్లా జలదుర్గానికి చెందిన షేక్ రమిజాబీ ఫిర్యాదు చేశారు. అతని నుంచి డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

తమ భూమిని ఆన్‌లైన్ చేసి సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన హనుమంతరావు కోరారు.

వేల్పుల శ్రీను అనే రౌడీషీటర్ తమ పొలాన్ని ఆక్రమించుకున్నాడని ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన వేల్పుల నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. అతని నుంచి తమ పొలాన్ని విడిపించాలని అర్జీ ఇచ్చారు.



తన తండ్రి కొనుగోలు చేసిన భూమిని కారుభుక్త వెంకట్రావు అనే వ్యక్తి రికా ర్డులు తారుమారు చేశాడని విశాఖ జిల్లా భీమిలి మండలం టి.నగర్‌పాలెంకు చెందిన వెంకట గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. దీనిపై విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

తమ గ్రామంలో ప్రభుత్వ భూములకు వైసీపీ నేతలు అక్రమ పట్టాలు తెచ్చుకోగా కలెక్టర్ వాటిని రద్దు చేసినా కిందిస్థాయిలో అధికారులకు లంచాలు ఇచ్చి మళ్లీ ఆన్‌లైన్ చేసుకున్నారని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామానికి చెం దిన తుమ్మల రామకృష్ణ తెలిపారు. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

తన కుమారుడిని హత్య చేయగా స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు తీసుకోవడం లేదని కాకినాడ జిల్లా ఏలేశ్వరంకు చెందిన జి.సత్యవతి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.



# నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణతో ఉద్యోగాలు

- **భోజన వసతి, యూనిఫామ్, మెటీరియల్**
- **యువత సద్వినియోగం చేసుకోవాలి**
- **సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్‌రెడ్డి**

విజయవాడ (చైతన్యరథం): గ్రామీణ నిరుద్యోగ యువతకు సీడాప్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సీడాప్ చైర్మన్ గునపాటి దీపక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణా కాలంలో ఉచిత భోజన వసతి, యూనిఫామ్, కోర్స్ మెటీరియల్ అందించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగా సీడాప్ కూడా తనవంతు పాత్ర నిర్వహిస్తుందన్నారు. ఒక వైపు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు..మరోపక్క సీడాప్ ద్వారా నైపుణ్య శిక్షణ తరువాత లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు.

ఇందుకోసం చాలా కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు వివరించారు. శిక్షణ అనంతరం ఆయా కంపెనీ ల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాలను రాష్ట్రంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్స్, శిక్షణా కేంద్రాల వివరాలకు seedap.ap.gov.in వెబ్‌సైట్, మరిన్ని వివరాలకు 0866-2571125, 8008879191 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

# ఎన్నికల హామీని అమలు చేసిన కూటమి ప్రభుత్వం

## ● హర్షం వ్యక్తం చేసిన టీడీపీ నేత బుద్ధ నాగజగదీశ్వరరావు



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విజయవంతంగా నడుస్తున్న కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమల్లో భాగంగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు కానుకగా మెగా డిఎస్సీ ప్రకటన విడుదల అయ్యిందని శాసనమండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. డైనమిక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈ మెగా డీఎస్సీ శుభవార్త విడుదలైందని రాష్ట్రంలో డీఎస్సీ అనే పారదర్శక ఉపాధ్యాయ నియామక వ్యవస్థను తీసుకువచ్చి, లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే విధంగా కౌన్సిలింగ్ వ్యవస్థను తీసుకువచ్చి, పక్కాగా అమలు చరిత్ర కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కౌన్సిలింగ్ వ్యవస్థకు పూర్తిగా తూట్లు పొడిచి లక్షలాది రూపాయలను దండుకున్న నీచ చరిత్రను ఒకసారి అందరూ మననం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 117 జీవోతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా చిన్నా భిన్నం అయ్యిందని లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విడిచిపెట్టి ప్రైవేట్ కాన్వెంట్ కి వెళ్ళిపోయారని నాగ జగదీష్ ఆరోపించారు. ఇందుకు గత ఏడాది గణనీయంగా తగ్గిన విద్యార్థుల నమోదులే ప్రత్యక్ష సాక్షాలు అన్నారు. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ ప్రకటన కూడా విడుదల చేయకుండానే పిల్లలు లేకుండా చేసి, స్కూళ్ళను మూసివేసి, తరగతులను విలీనం చేసి ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉందని చూపించారన్నారని నాగ జగదీష్ జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. వాటన్నిటినీ సరి చేయడానికే యువ నేత నారా లోకేష్ విద్యాశాఖను ప్రత్యేక శ్రద్ధతో తీసుకుని ఒక ఛాలెంజ్‌గా నిర్వహిస్తున్నారన్నారని నాగ జగదీష్ అన్నారు. విద్యాశాఖ ను పూర్తిగా పక్షాళన చేసి విద్యార్థుల నమోదులు పెంచడానికి, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు జరిగేలా ఆయన గత కొంతకాలంగా శ్రమిస్తున్నారన్నారని, ఎట్టకేలకు సమస్యలన్నీ పరిష్కరించి, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే రాష్ట్రంలో నూతన విద్యా విధానం తో పాఠశాలలను అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారని, పై స్థాయిలో ఉన్న అన్ని ఉపాధ్యాయ ఖాళీలకు పదోన్నతులు కల్పించి, ప్రస్తుతం ఉన్న, కొత్తగా ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ అయ్యేవిధంగా ప్రకటన విడుదల చేశారన్నారని నాగ జగదీష్ అన్నారు. అలాగే నిరుద్యోగులకు ఇబ్బంది కలగకుండా వయోపరిమితిని రెండు సంవత్సరాలు పెంపుకు నిర్ణయం తీసుకున్నారన్నారని, అన్ని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి ఆయన చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తున్నారన్నారని ఎటువంటి న్యాయపరమైన సమస్యలు, ఇబ్బందులు ఎదురు కాకుండా పక్కాగా నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం నిర్వాకంతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేని పరిస్థితి నుంచి పది నెలల్లోనే భర్తీ చేయగలిగే స్థాయికి విద్యాశాఖను తీసుకువచ్చి, ఎన్నికల హామీ అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కంకణం కట్టుకుందని, 20 లక్షలు ఉద్యోగాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, విశాఖపట్నం ఐటీ హబ్‌గా, ఆర్థిక రాజధానిగా, విశాఖ రైల్వే జోన్‌గా, మెట్రో రైల్ ఏర్పాటు, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎర్పోర్ట్ చెన్నై టు శ్రీకాకుళం బీచ్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆలోచనతో కేంద్రం సహకారంతో కూటమి ముందుకు సాగుతుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు.

# నియోజవకర్గ అభివృద్ధికి సహకరించండి



రంపచోడవరం (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికి సహకరించి పెద్దఎత్తున నిధులు కేటాయించాలని ఏపీ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ కోరారు. రాజవొమ్మంగి మండలం కిర్రాబు ఆనకట్ట నిర్మాణం, రంపచోడవరం మండల కేంద్రంలో చింతూరు డివిజన్ నందు అన్నా క్యాంటీన్‌లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే మిరియాల శిరీష అందించిన వినతిపత్రంపై మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# థాంక్యూ సీఎం సార్... డీఎస్సీ అభ్యర్థుల ఆనందం

మెగా డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫి కేషన్ ఖరారైంది. ఆదివారం నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, మాక్ టెస్టు మే 20 నుంచి ఉంటాయి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ)లు జూన్ ఆరు నుంచి జూలై 6వ తేదీ వరకు జరుగు తాయి. ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వెలువడిన ఈ నోటిఫికేషన్‌తో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు ఆనందోత్సాహాల్లో మురిసిపోయారు. ఉపాధ్యాయ అభ్యర్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.

# గిరిజన ప్రాంతాలలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం

## ● అరకు లోయలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు భవనాలను ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



అరకు (చైతన్యరథం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పథంలో కీలక ముందడుగు పడింది. కోటి రూపాయాల వ్యయంతో నిర్మించబడిన అదనపు భవనాలను సోమవారం రాష్ట్ర మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఘనంగా ప్రారంభించారు. “పరితృప్తికరమైన విద్యా వాతావరణం కల్పించడానికి అవసరమైన మౌలిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. అరుకు వంటి గిరిజన ప్రాంతాలలో విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో ఈ అదనపు భవనాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి” అని అన్నారు. “గ్రామీణ మరియు ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమీపంలోనే అందించాలన్న ఆలోచనతో ఈ నిర్మాణం చేపట్టబడింది. అభివృద్ధి అన్నది నగరాలలో మాత్రమే పరిమితంగా ఉండకూడదు. విద్య ద్వారా సమాజంలో సుస్థిర మార్పు వస్తుంది” అని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీస్, గ్రంథాలయం అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హాజరై మంత్రి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



కించుమాందా గ్రామంలో బ్రిడ్జ్‌ను ప్రారంభించిన మంత్రి

సీతారామరాజు జిల్లా, కించుమాందాలో రూ. 4.40 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జ్‌ను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. కించుమాందా గ్రామ అభివృద్ధి దిశగా కీలకమైన అడుగు వేసినట్టు రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణం ద్వారా సమీప పట్టణాలతో కలిపే ప్రధాన రహదారిగా మారనుందన్నారు. వర్షాకాలంలో గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ బ్రిడ్జి నిర్మాణం ఉపయోగపడనుందన్నారు. ఈ కార్యకక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీకి ప్రధానమంత్రి రావడం శుభసూచకం : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): అమరావతి పునర్మాణ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రావడం శుభసూచకమని తెలుగుదేశం పార్టీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలువురు కేంద్ర మంత్రులతో మంగళవారం సమావేశం అవుతారని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలుస్తారని అన్నారు. ప్రధాని మోదీ పర్యటన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆసక్తితో ఎదురుచూస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి సూచిక అని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి మోదీ సహాయ సహకారాలతో ఈసారి అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్ణయిత సమయంలోనే పూర్తి చేస్తామని అన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీకి తీరని నష్టం జరిగిందని విమర్శించారు. ఏపీకి ప్రధాని సహాయ సహకారాలు చాలా అవసరమని చెప్పారు. ప్రధాని అమరావతికి రావడం ద్వారా పెట్టుబడిదారుల్లో, ప్రజల్లో కొత్త శక్తి, ఉత్సాహం వస్తాయని... తద్వారా ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అనేకమంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని ఎంపీ అప్పలనాయుడు పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం : గణబాబు



గోపాలపట్నం (చైతన్యరథం): ఏపీ ముఖ్యమంత్రిగా ప్రగతికి బాటలు వేస్తున్న దార్శనికుడు నారా చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ విప్ పి.గణబాబు కొనియాడు. చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం పశ్చిమ నియోజకవర్గం ప్రధాన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తొలుత సీఎం చంద్రబాబు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ.. ముస్లిం, క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని, ఆయనతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవే పూర్తి... 6 వరుసలుగా మెరిసిపోతున్న రహదారి



విజయనగరం (చైతన్యరథం): జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవే- 33సీడీపై జామి వద్ద ఇంటర్ ఛేంజ్ రింగ్ రోడ్డు పూర్తయింది. చుట్టూ పచ్చని పొలాలు మధ్యలో నల్లగా సరళరేఖలా ఉన్న హైవే పైకి చేరాలన్నా, రెండు వైపులకు వెళ్లాలన్నా ఈ ఇంటర్ ఛేంజే ఆధారం. గంట్యాడ, జామి, ఎస్.కోట మండలాల రాకపోకలకు ఉద్దేశించిన ఈ రింగ్ రోడ్డు ప్రస్తుతం ఆ ప్రాంత ముఖచిత్రాన్నే మార్చేసింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయపూర్ నుంచి విశాఖపట్నం వరకు 6 వరుసలుగా నిర్మిస్తున్న హైవేతో ఆయా మండలాలకు కొత్త కళ వచ్చింది. విజయనగరం జిల్లాలోని గంట్యాడ మండలం కొర్లాం నుంచి కొత్తవలస మండలం కంటకాపల్లి వరకు చేపట్టిన రహదారి పనులను పూర్తి చేసినట్లు రహదారి ఇన్‌ఛార్జి రాజశేఖరం వెల్లడించారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి పాలన

●రూ.2.10 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఎంపీ పురందేశ్వరి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగిపోతుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. సోమవారం కొంతమూరు పంచాయితీ కొంతమూరు, కోలమూరు, రాయుడుపాకల ప్రాంతాలలో 2.10 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రారంభోత్సవం చేశారు. ఆ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయి పల్లె ప్రాంతాలు కుంటి పడిపోవడం మనమందరం చూసామని, మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో ఈరోజు కొంతమూరు గ్రామంలో జరిగే ప్రారంభోత్సవాలే నిదర్శనమని, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూరల్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు తీస్తున్నాయని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అనేక పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని, ఈరోజు 2.10 కోట్ల రూపాయలతో నూతన నిర్మాణం చేసిన అనేక సీసీ రోడ్లను ప్రారంభించామని తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్య మెయిన్ డ్రైనేజీ నిర్మించాల్సి ఉందని జంగాలపల్లి కాలనీ నుండి మెయిన్ రోడ్డు వరకు ఆక్రమణలు తొలగించి 2 కోట్ల రూపాయలతో మెయిన్ డ్రైనేజీ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, వర్షాకాలం నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే 3.82 కోట్ల రూపాయలతో అనేక సీ.సీ రోడ్లు, డ్రైన్లు నిర్మించేందుకు, ప్రతిపాదనలు సిద్ధం చేశామని త్వరలోనే పనులు మొదలు పెడతామని అన్నారు. కొంతమూరు ప్రాంతమంతా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం రేపు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి వారి జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్, మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.నాగేంద్ర, దండమూడి ప్రసాద్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, కురుకూరి కిషోర్, నారాయణ గౌడ్, ఆకుల శ్రీధర్, పి.ఆర్ డి.ఈ రవి, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, దండమూడి ప్రమీల, తాడేపల్లి నాగరాజు, వడ్డీ రామకృష్ణ, యానాపు యేసు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యం హత్య కేసు మళ్లీ విచారణ చేపట్టాలి : ఏబీవీ



కాకినాడ (చైతన్యరథం): వైసీపీ నేత అనంతబాబు చేతిలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం దారుణ హత్యకు గురైనట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో అతడి తల్లిదండ్రులను విశ్రాంత డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు కలిశారు. 2022 మే 20న జరిగిన ఈ హత్య వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం ఏబీవీ మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో జరిగినంత లోపభూయిష్టమైన దర్యాప్తును తన 35 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎప్పుడూ చూడలేదన్నారు. "దళిత యువకుడు చనిపోయాడు న్యాయం చేయాలన్న ఆలోచన లేకుండా, కేసు వీగిపోయేలా నివేదికలు ఇచ్చారు. ఎఫ్ఐఆర్కు, ఛార్జ్ షీటుకి సంబంధం లేదు. మధ్యవర్తులు చెప్పేదానికి, ఎస్పీ వాదనకు పొంతన లేదు. ఛార్జిషీటు దానంతట అదే వీగిపోయేలా, కేసు కొట్టేసేలా ఈ కేసును నీరుగార్చారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ చరిత్రలోనే ఒక మచ్చగా మిగిలిపోయే దర్యాప్తు ఇది. న్యాయస్థానం అనుమతితో ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి.. మళ్లీ మొదటి నుంచి విచారణ చేపట్టాల్సిన అవసరముంది. ఈ విషయమై కాకినాడ కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేయడానికి వచ్చాను. కాకినాడలో ఓ అపార్ట్మెంట్లో పని చేసుకునే కుటుంబం.. బెదిరింపులకు భయపడి ఒక మారుమూల పల్లెలో నాలుగు ఇళ్లల్లో పాచిపనులు చేసుకునే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఈ కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీ అన్నారు.

## రైతులకు అండగా ప్రభుత్వం :దుర్గేశ్

నిడదవోలు (చైతన్యరథం): ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరం నుంచి నిడదవోలు మీదుగా కానూరుకు వెళ్తున్నారు. మార్గమధ్యలో తన కాన్వాయ్ను ఆపి ధాన్యం క్రయవిక్రయాలపై రైతులతో మాట్లాడారు. ధాన్యం అమ్మకం, కొనుగోళ్ల విషయంలో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధాన్యం విక్రయాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి రైతులకు సూచించారు. చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి స్పష్టం చేశారు. ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని, ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.

# అవినీతి... అక్రమాలను ఉపేక్షించం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): గత పదేళ్లు గన్నవరం నియోజకవర్గ ప్రజలు స్థానికంగా జరిగిన అవినీతి, అక్రమాలు, ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. ఇకపై అటువంటి వాటిని ఉపేక్షించేది లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. గన్నవరం తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూదందాలకు పాల్పడే వ్యక్తులతో పాటు ప్రభుత్వ భూములు ఆక్రమించే భూదొంగలు.. అవినీతికి పాల్పడే అధికారులు భరతం పడతానని హెచ్చరించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జా, మైనింగ్ మాఫియా గత ఐదేళ్లు ఇష్టారాజ్యంగా కొనసాగిందన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కట్టిన కట్టడాలను కూల్చేస్తానన్నారు. మైనింగ్ తవ్వకాలు తాను ఆపినట్లు నియోజకవర్గంలో దుష్ప్రచారం చేస్తున్నారని.. ప్రభుత్వ అనుమతుల్లో జాప్యం నెలకొందన్నారు. భూ కబ్జాల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాపులపాడు తహసీల్దార్కు వార్నింగ్ ఇచ్చినట్లు గుర్తుచేశారు. చిక్కవరం బ్రహ్మలింగయ్య చెరువులో మట్టి తినేశారని, శివలింగాన్ని అర్ధరాత్రి తొలగించారని అలాంటి పనులు తాను చేయనన్నారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో తన వెంట వచ్చిన వైకాపా నాయకులకు ఇప్పటివరకు ఎటువంటి పదవులు ఇవ్వలేదని.. రానున్న రోజుల్లో పార్టీ అధిష్టానంతో మాట్లాడి వారికి పదవులు ఇచ్చేలా చూస్తానన్నారు. అనంతరం పలువురు బాధిత కుటుంబ సభ్యులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు.

# పేదవాడి కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లు

●సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేసిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు అమలు జరుపుతున్న అన్న క్యాంటీన్లు పేదవాడి కడుపు నింపుతున్నాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన తూర్పుగోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా పర్యటనలో భాగంగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహింపబడుతున్న అన్న క్యాంటీన్ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో కలిసి సందర్శించారు. అక్కడ ఉన్న ప్రజలతో మంత్రి రామానాయుడు మమేకమై క్యాంటీన్లో ఆహార పదార్థాల నాణ్యత, రుచి గురించి అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు పేదల కడుపు నింపుతున్నారని ఆనందాన్ని వ్యక్తపరిచారు. సాధారణ ప్రజలతో కలిసి క్యూలో నిలబడి భోజనం తీసుకుని చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... అన్న క్యాంటీన్లో ఐదు రూపాయలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరో ఐదు రూపాయలతో భోజనం, రాత్రి ఐదు రూపాయలతో టిఫిను ఇలా 15 రూపాయలకే రోజంతా పేదవాడి కడుపు నింపుతున్నాయని చెప్పారు. నాడు 2014 -19లో పేదవారి కడుపు నింపడానికి నాడు చంద్రబాబు అన్నా క్యాంటీన్లు తెరవగా జగన్ అధికారంలోకి వచ్చి పూర్తిగా మూసివేసాడు అన్నారు. పేదవారిపై కక్షతోనే జగన్ అన్న క్యాంటీన్లు రద్దు చేసి, పేదల కడుపు కొట్టాడన్నారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసిన వెంటనే పాలకొల్లులో పేదలకు కడుపు నింపేలా, ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఆకలి తీర్చడం జరిగిందన్నారు. ఐదేళ్లపాటు దాతలు, టీడీపీ శ్రేణులు, ఎన్ఆర్ఐ సహకారంతో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నా క్యాంటీన్లను కొనసాగించి పేద వర్గాల ఆకలి తీర్చామన్నారు. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మానవత్వంతో మొదట చేసిన ఐదు సంతకాల్లో అన్న క్యాంటీన్లు ఒకటి అన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 250 అన్న క్యాంటీన్ల ద్వారా పేద వర్గాలతో పాటు కార్మికులు, పల్లెల నుంచి పట్టణాలకు వచ్చే ప్రజలు, విద్యార్థులకు మూడు పూటలా కడుపు నింపుతున్నామన్నారు. అన్న క్యాంటీన్లో తాను స్వయంగా భోంచేసానని ఎంతో రుచికరంగా నాణ్యత ప్రమాణాలతో ఉన్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు.

# జాబ్ కార్డుని ఉపయోగించుకోవాలి : దాసరి శ్యామ్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని వారికి ఈ పథకం ఒక సంజీవని అని అన్నారు. సంవత్సరానికి 100 పని దినాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. శ్రీనివాసపురంలో సోమవారం స్థానిక సూరయ్య చెరువులో ఉపాధి హామీ పనులను స్థానిక నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జాబ్ కార్డు దారులతో మాట్లాడారు. వారు 100 రోజుల నుంచి 150 రోజులకు పెంచాలని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. పనులను ప్రారంభించిన వారిలో ఉప సర్పంచ్ పొల్నాటి శ్రీను, మండల రైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు, తడికల మోహన్ కూలీలు పాల్గొన్నారు.

# గుంటూరు శంకర్ విలాస్ వంతెన విస్తరణ పనులు

గుంటూరు (చైతన్యరథం): నగరంలోని శంకర్ విలాస్ వంతెన విస్తరణ భూసేకరణకు అంగీకరించిన షాపు యజమానులకు సోమవారం కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెక్కుల పంపిణీ చేశారు. గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గళ్ళ మాధవి, బూర్ల రామాంజనేయులు, కలెక్టర్ నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. వంతెన విస్తరణలో భాగంగా షాపులు కోల్పోయిన వారిలో 21 మందికి 70 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. భూమి ఇవ్వడానికి ముందుకు వచ్చిన వారికి కూటమి ప్రభుత్వం తరుపున కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. వంతెన నిర్మాణంపై కొంతమంది కావాలని దుష్ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మొద్దని కోరారు. అభివృద్ధిని అడ్డుకునేందు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. నగరాభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని పెమ్మసాని తెలిపారు. బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు ఉండవన్నారు.

# సివిల్స్ ఉచిత శిక్షణకు 13 మంది అభ్యర్థుల ఎంపిక

## ●మహిళా అభ్యర్థులను అభినందించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




వినుకొండ (చైతన్యరథం): ముందుగానే ప్రకటించినట్లుగా ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆధారంగా సివిల్స్ ఉచిత శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ మేరకు అర్హత సాధించిన 13 మందిని సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ క్యాంపు కార్యాలయంలో అభినందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మంచి లక్ష్యం కోసం కలిసి వస్తున్న లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ అధినేత డా.లక్ష్మయ్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నా అన్నారు. ఎంపికైన వారికి శిక్షణ పరంగా వారు చూసుకుంటున్నారని, వసతి, భోజనం శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో లక్ష్మయ్య వద్ద సివిల్స్, గ్రూప్స్ శిక్షణ తీసుకున్న అనేకమంది ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డారని ఆదేబాటలో కొత్తవారు కూడా నడవాలన్నదే తన ఆకాంక్షగా తెలిపారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా సహకారం తీసుకునే వారు మళ్లీ ఈ సమాజానికి ఉపయోగపడాలనేది తన కోరిక అన్నారు. జీవితాల్లో స్థిరపడిన తర్వాత ఆదాయంలో కొంత సేవకు ఇవ్వడం, నిజాయతీగా ఉండడం, ఇతరులకు సహాయకారిగా ఉండడం ముఖ్యమన్నారు. ఇప్పుడు చేర్చుకుంటున్న వారికి మళ్లీ 6 నెలలు, ఏడాదికి పరీక్షలు ఉంటాయని, ప్రతిభఆధారంగానే కొనసాగింపు ఇస్తామన్నారు. ఎక్కడ ఉన్నా మంచి వ్యక్తిత్వంలో 13 మందికి సేవచేసేలా ఉండాలని సూచించారు.

# విజయవాడ సమగ్రాభివృద్ధితో పాటు సుందరీకరణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం

## ●ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆధునీకరణలో విజయవాడ రూపు రేఖలు మారుతున్నాయి. రాజధాని అమరావతి ప్రాంతంలో భాగమైన విజయవాడ నగరాన్ని మరింత సుందరీకరణగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాప్రతినిధులైన తమతో పాటు, ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. అందులో భాగంలోనే విజయవాడ ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరిలతో కలిసి విజయవాడ సమగ్ర అభివృద్ధితో పాటు సుందరీకరణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ వాటర్ ట్యాంక్ ప్రాంతంలోని రోడ్ నెంబర్ 5కు, భారతినగర్‌లో 13వ,14వ,15వ,10బి, 4ఏ రోడ్లకి సుమారు 2కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల పనులకు సోమవారం ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ నగరాభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారని, అందుకే నగరంలోని రోడ్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటీవల మంత్రి నారాయణ సీ.ఆర్.డి.ఏ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో నగరంలోని డ్రైనేజీ, ఎస్టీపీ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. వర్షం పడిన సమయంలో నోవాటెల్ సమీపంలో వున్న రెండు ఫ్లై ఓవర్స్‌కి మధ్య రోడ్లపై వర్షం నీరు నిలిచిపోయే విషయం, ఫ్లై ఓవర్స్‌కి పైప్‌లైన్స్ లేకపోవటంపై నుంచి రోడ్డుకి మీదకి నీళ్లు పడే సమస్య నేషనల్ హైవే అధికారుల దృష్టి తీసుకువెళ్లగా త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరిస్తామన్నారని తెలిపారు. ఇక నేషనల్ హైవే అథారిటీ అధికారులు బెంజ్ సర్కిల్ నుంచి ప్రారంభించాల్సిన డ్రైనేజీ పనులు నెలరోజుల్లో కార్యరూపంలోకి తీసుకువస్తారని తెలిపారు. విజయవాడనగరాన్ని మరింత సుందరీకరణ చేసేందుకు ప్రజాప్రతినిధులందరూ కలిసి కట్టుగా కృషి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ... విజయవాడ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి పర్యటానికి సీఎం చంద్రబాబు ప్రత్యేకమైన శ్రద్ధ వహించారు. నిధుల సమకూర్చి ఈనాలుగున్నరేళ్లలో నగరాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో వున్నారని తెలిపారు. చిన్నపాటి వర్షానికే మునిగిపోయే ఈ ప్రాంతం అభివృద్ధి కోసం సీఆర్డీయే నిధుల నుంచి 200 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందన్నారు. నిడమానురు, కంకిపాడు నుంచి విజయవాడలోకి సులువుగా వచ్చేందుకు అవుటర్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనుల కోసం రూ.50 కోట్ల రూపాయలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ నిధులతో ప్రధాన సమస్యలన్నీ పరిష్కారమవుతాయన్నారు.

# పీ -4 స్ఫూర్తితో పేదలకు మన్నవ మోహనకృష్ణ సేవా కార్యక్రమాలు

- చంద్రబాబునాయుడి 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిరు వ్యాపారులకు 75 తోపుడు బండ్ల పంపిణీ
- సమాజంలో పేదరిక నిర్మూలన కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించిన మన్నవ మోహనకృష్ణ






గుంటూరు (చైతన్యరథం): ప్రగతి వారధి, సంక్షేమ సారధి, ప్రజాసేవలో 75 ఏళ్ళ యువకుడు, దార్శనికుడు నారా చంద్రబాబునాయుడికి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తన మన్నవ మోహనకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గతంలో పెద్దఎత్తున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన మన్నవ మోహన కృష్ణ అధినేత జన్మదినాన్ని పురస్కరించుకుని మరోసారి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని నిరుపేద కటుంబాలకు 75 తోపుడు బండ్లను పంపిణీ చేశారు. అనంతరం మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజును పరస్కరించుకుని నిరు పేదలకు స్వయం ఉపాధి కల్పించే చిరు సాయం అందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబునాయుడికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, జోన్ 5 ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలు కాపాడటంలో రాజీపడొద్దు

## : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడటంలో రాజీపడొద్దని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. అరండల్ పేట సీ.ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆరోగ్యరాజు సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధి నియోజకవర్గానికే కీలకమని, కాబట్టి శాంతి భద్రతలు సమర్థవంతముగా నిర్వహించాలని, ప్రజల భద్రతే ముఖ్యమని పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల సున్నితముగా ప్రవర్తించి, ఫ్రెండ్లీ పోలీస్ అనిపించుకోవాలని సూచించారు. ఆకతాయిలు, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

# సంచార కుటుంబాలకు అండగా ఉంటా

## : టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య

- రోడ్ల వెంబడి చిత్తు కాగితాలు ఏరుకుని అమ్ముకునే కుటుంబాల పరామర్శ
- మౌలిక వసతులతో పాటు గుర్తింపు కార్డులు, ఇళ్లు మంజూరు చేయిస్తా
- ఎమ్మెల్యే కృతజతలు తెలిపిన అరవమాల కాలనీ మహిళలు



చీరాల (చైతన్యరథం): స్థానిక ఫైర్ స్టేషన్ రైల్వే గేటు సమీపంలో శ్మశానం వద్ద రోడ్డుపై నివాసం ఉంటూ రోడ్ల వెంబడి చిత్తు కాగితాలు ఏరుకుని అమ్ముకునే సంచార కుటుంబాలను నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమవారం పరామర్శించారు. సోమవారం డిబిఆర్‌సి ఏరియా కోఆర్డినేటర్ భగవాన్ దాస్, జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అరవమాల కాలనీలో పర్యటించారు. అక్కడ నివసిస్తున్న వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సొంత ఇళ్ళు లేకపోవడంతో శ్మశానంలోనే తామంతా జీవనము సాగిస్తున్నామని, తమకు గృహ నిర్మాణం చేపట్టి, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, జీవనోపాధి కల్పించాలని వారు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొండయ్య జిల్లా కలెక్టర్ వెంకట మురళి, హౌసింగ్ పీడీతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టి వారికి అందించేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సెంటు పట్టాలను అందించేలా చర్యలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కొండయ్య మీడియాతో మాట్లాడుతూ... ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రత్యేక చొరవ తీసుకోని ప్రభుత్వ పథకాలన్నింటిని అందిస్తామని పెన్షన్లు, కుట్టు మిషన్లపై శిక్షణ అందించి ఉపాధి చూపించి అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వేసవి కాలం కావడంతో రోడ్లపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, రెవెన్యూ అధికారులు తక్షణమే వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి వివరాలు సేకరించి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

# రేపే పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదల




అమరావతి (చైతన్యరథం): పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 23న ఉదయం 10 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలతో పాటు ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఓపెన్ స్కూల్ ఇంటర్ ఫలితాలను సైతం విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఫలితాలను ఈ విధంగా చూసుకోవచ్చు: అభ్యర్థులు తమ ఫలితాలను https://bse.ap.gov.in, https://apopenschool.ap.gov.in/ వెబ్‌సైట్‌లతో పాటు 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలకు దాదాపు 6 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరైన విషయం తెలిసిందే. 'మన మిత్ర' వాట్సప్ ద్వారా : అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్‌లోని వాట్సప్‌లో 9552300009 నంబర్‌కు " హాయ్" అని మెసేజ్ పంపి, విద్యా సేవలను ఎంచుకుని, ఆపై ఎస్ఎస్‌ఈ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఎంచుకుని, రోల్ నంబర్‌ను నమోదు చేయడం ద్వారా ఫలితాల పీడీఎఫ్ కాపీని పొందవచ్చు. అలాగే, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల లాగిన్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎల్‌ప్‌పీ మొబైల్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థుల లాగిన్‌ల ద్వారా ఫలితాలు పొందే సౌలభ్యం కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

# కమనీయం... రాములోరి కళ్యాణం

## పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

ఇందుకూరుపేట, (చైతన్యరథం): మండలంలోని రాముడుపాళెం గ్రామ పరిధిలోని ఎర్రంకి దిబ్బ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకొని తీర్ధ. ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని భక్తులతో కలిసి తిలకించారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోదూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్‌లతో పాటు స్థానిక టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీఎస్సీ నోటిఫికేషన్‌తో
# నిరుద్యోగుల్లో పండుగ వాతావరణం

చిత్తూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో నిరుద్యోగులలో ఒక పండగ వాతావరణం కనిపిస్తోందని చిత్తూరు టీడీపీ నేతలు పేర్కొన్నారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా 16347 టీచర్ ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం 15, 16 నెంబర్ జీవోలు విడుదల చేయడంతో నిరుద్యోగుల్లో ఆనందం కనిపిస్తోందని ఉపాధ్యాయుల విలువ తెలిసిన చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడానికి, పేదవారి పిల్లలు చదివే ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారన్నారు. వైసీపీ హయాంలో అప్పటి విద్యా శాఖ మంత్రి బీ సత్యనారాయణ ఉపాధ్యాయుల బదిలీల కోసం 50 కోట్ల రూపాయలు లంచాల రూపంలో మెక్కి న విషయాన్ని నిరుద్యోగులు చర్చించుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి యువరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## నిరుద్యోగులకు
# ఊపిరి పోశారు

### డీఎస్సీ నోటిఫికేషన్‌పై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సీఎం చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు

దర్శి, (చైతన్యరథం): గత ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని కూటమి సర్కారు అమల్లోకి తెచ్చిందని టీడీపీ దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. మెగా డీఎస్సీని చూసి ఓర్వలేక వైసీపీ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలకు తెరలేపారని వీటిని తిప్పి కొట్టాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య పట్ల ఉన్న మక్కువ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో మొత్తం ఆయన ముఖ్యమంత్రిగా చేసిన మూడు పర్యాయాలు కాలంలో 1 లక్ష, 97 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశారన్నారు. వైసీపీ మాత్రం ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయకపోగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ఉపాధ్యాయులను వైన్



షాపులకు కాపలాదారులుగా, నాడు నేడు పేరుతో మరుగుదొడ్లను శుభ్రపరిచే బాధ్యతలు అప్పగించి అవమానాలకు గురిచేసారన్నారు. మెగా డీఎస్సీ ప్రకటించినందుకు నిరుద్యోగులు తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యా, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు డాక్టర్ లక్ష్మి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# అమ్మో ఎమ్మెల్యే కాకర్ల!

### అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం..!

### స్వయంగా ఆగంతకులపై ఆకస్మిక దాడి అధికారులకు అప్పగింత

వింజమూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే నిఘా నేత్రంతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను వెంబడించి పట్టుకున్న సంఘటన వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో చోటు చేసుకుంది. వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామ సమీపంలో ఉన్న నల్ల కొండ వద్ద గత కొద్ది రోజులు నుండి అక్రమంగా గ్రావెల్ తరలించి డంపింగ్ చేసుకుంటున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రెండు రోజుల క్రితం వచ్చింది. బిజీ షెడ్యూల్లో ఉన్న ఎమ్మెల్యే ఖాళీ సమయాన్ని చూసుకొని సోమవారం 11 గంటల సమయంలో ఎవరికీ సమాచారం ఇవ్వకుండా నల్లగొండ్ల గ్రామానికి చేరుకున్నారు. అక్కడ సీక్రెట్ ఆపరేషన్ చేసి వాహనాలను వెంబడించి పట్టుకొని ఆ తర్వాత అధికారులకు ఫోన్ చేసి వారిని పిలిపించి వాహనాలను అప్పగించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కొంతమంది పని కట్టుకొని తన పేరు చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వారికి అధికారులు కూడా సహకరిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. నేను ఎప్పుడూ ఎవరికీ చెప్పను, ఏదైనా అత్యవసరమైతే నేనే డైరెక్ట్ గా మాట్లాడుతా, నేను మాట్లాడితేనే తీసుకోండి, నా పేరు చెప్తే వినకండి, అని అధికారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. అలసత్వం ప్రదర్శిస్తూ అక్రమాలకు తావిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వింజమూరు మండలం నల్ల గొండ్ల గ్రామంలో ఉప సర్పంచ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ తీర్మానం కూడా ఇస్తామని చెప్పి మరీ అక్రమ గ్రావెల్ తవ్వకానికి పాల్పడ్డారన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.








# కొత్త సీసీ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, (చైతన్యరథం): పట్టణంలోని 25 వ వార్డు గాయత్రి నగర్‌లో సోమవారం ఉదయం 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ డ్రైన్ శంకుస్థాపన



కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుకు వార్డు పార్టీ నాయకులు కార్యకర్తలు కాంట్రాక్టర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, పెంట్రాల సుబ్బారావు, గుర్రం మల్లికార్జున, బత్తిన వెంకయ్య, బత్తిన మాల్యాద్రి, చిట్టాబత్తిన మాలకొండయ్య, నవులూరి మాలకొండయ్య, పొడపాటి నాగేశ్వరరావు, రావూరి రామకోటయ్య, ముచ్చు వేణు, శ్రీహరి నాయుడు కాంట్రాక్టర్ కంద్రా నర్సయ్య, దివి శంకర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురు డొంక రోడ్ నుండి మసీద్ వరకు 60లక్షల రూపాయలతో నిర్మిస్తున్న డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న పెనమలూరు ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ ఆయన వెంట కూటమి నాయకులు కార్యకర్తలు

# మాటిచ్చారు.. నిలబెట్టుకున్నారు!

**డీఎస్సీ ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం, కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సవిత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**

సోమందేపల్లి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని ఇది చేతుల ప్రభుత్వం అని మంత్రి సవితమ్మ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి డీఎస్సీ అభ్యర్థులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు మంత్రి లోకేష్ స్వీకారం చుట్టారన్నారు ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు జన్మదిన కానుకగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. రాష్ట్ర చరిత్రలో 1.80 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి తొలి సంతకం చేశారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలకు మూడు నెలల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ అంటూ హడావిడి చేసి నిరుద్యోగులకు దగా చేశారన్నారు. ఇప్పటికే 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు నిర్వహించామని తెలిపారు. ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ విధానం తెచ్చింది కూడా టీడీపీ ప్రభుత్వమని, వైసీపీ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను బార్లు, బ్రాందీ షాపుల దగ్గర కాపలా పెట్టారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

### చరిత్రలో నిలిచిపోతారు

**మడకశిరం :** డీఎస్సీ నోటిఫికేషన్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని చరిత్రలో నిలిచిపోయారని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు అన్నారు. మడకశిరలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, డీఎస్సీ అభ్యర్థులతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులను జగన్ రెడ్డి మోసం చేశాడన్నారు. ఇచ్చిన మాటను తప్పి చరిత్రహీనుడిగా జగన్ రెడ్డి మిగిలిపోతాడన్నారు. 2019 ఎన్నికల ముందు 23వేల ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భర్తీ చేస్తామని, ఆ తర్వాత 18వేల ఖాళీలు భర్తీ చేస్తామని, అసెంబ్లీలో కేవలం 8,366 పోస్టులు భర్తీ చేస్తామని, 2024 ఎన్నికల ముందు 6,100 పోస్టుల భర్తీకి తూతూమంత్రంగా నోటిఫికేషన్ ఇచ్చి డీఎస్సీ అభ్యర్థులను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు, నేడు ఆ హామీని నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఓ వరం అని తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల డీఎస్సీ అభ్యర్థులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



# అధినేత ఆన... వాల్మీకి సురేంద్ర కుటుంబానికి టీడీపీ అండ

ఆలూరు, (చైతన్యరథం): అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా ర్యాలీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి అటికలగుండు సురేంద్ర హఠాత్తుగా గుండెపోటు రావడంతో కుప్పకూలి పడిపోయారు. సురేంద్రను ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. ఈ విషయాన్ని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పాటిస్తున్నటువంటి సంప్రదాయానుసారం సోమవారం జిల్లా





తెలుగుదేశం పార్టీ తరుపున పార్టీ అధ్యక్షుడిగా సురేంద్ర స్వగ్రామానికి చేరుకొని వారి పార్థివ దేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి శ్రద్ధాంజలిఘటించి నివాలులర్పించారు. అనంతరం వారి కుటుంభ సభ్యులకు ధైర్యాన్నిస్తూ, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుల నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్లి మృతి చెందిన స్రురేంద్ర కుటుంభానికి పార్టీ అన్నివిధాలుగా అండగా నిలిచి, ఆదుకుంటామనీ తెలియజేశారు. సురేంద్రగారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం 2024 అభ్యర్థి బి. వీరభద్రగౌడ్, రాష్ట్ర కార్యదర్శి వైకుంటం శివప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, మాజీజడ్పీటీసీ సభ్యులు మీనాక్షీనాయుడు, టీడీపీ, బీజేపీ. జనసేన, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం

### కార్యకర్తలకు మంత్రి సవిత హామీ

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గం సోమందేపల్లి మండలం కార్యాలయంలో, మాగే చెరువు పంచాయతీ, జూలుకుంట పంచాయతీ, కేతగానిచెరువు, ఈదులబలాపురం పంచాయతీ టీడీపీ నాయకులు కార్యకర్తలతో సమావేశం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని నాయకులకు తెలియజెప్పారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. పార్టీ ఆదేశించిన అన్ని కమిటీలను త్వరగా పూర్తి చేయాలని గ్రామంలోని నాయకులను కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.





# మోయలేని బాధను మిగిల్చిపోయావా భయ్యా!

**జకీవుల్లా మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఉద్వేగం పార్థివ దేహాన్ని మోసిన ఎమ్మెల్యే**

**అంత్యక్రియలు ముగిసే వరకు అక్కడే నివాళులర్పించిన మంత్రి, టీడీపీ నేతలు**

ఆనంతపురం): ఎన్నికల్లో వెన్నంటే ఉంటి నా గెలుపు కోసం కష్టపడి ఇప్పుడు విడిచి వెళ్లిపోయావా మిత్రమా అంటూ జకీవుల్లా మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఉద్వేగానికి గురయ్యారు. ఆదివారం రోజు గుండెపోటుతో అకాల మరణం చెందిన జకీవుల్లా పార్థివదేహాన్ని హైదరాబాద్ నుంచి అనంతపురంలోని తన నివాసానికి తరలించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశుడు యాదవ్, మంత్రి సవిత లతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి జకీవుల్లా ఇంటికి వెళ్లారు. ఆయన పార్థివ దేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళు



లర్పించారు. అనంతరం మాజీ ఎంపీ సైపుల్లాకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జకీవుల్లా మృతితో తన కార్యక్రమలన్నీ రద్దు చేసుకున్నారు. ఉదయం నుంచి అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఆయన అక్కడే ఉండిపోయారు. జకీవుల్లాను చివరిసారి చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కర్నీ కలుస్తూ కార్యక్రమం చివరకు ఎమ్మెల్యే అక్కడే కనిపించారు. అంతిమయాత్రలో జకీవుల్లా పార్థీవదేహాన్ని మోస్తూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు. అశోక్ నగర్ లోని ఖబరస్తాన్‌లో అంత్యక్రియలు పూర్తయ్యే దగ్గుపాటి వారి కుటుంబం వెంట ఉన్నారు. అంతిమయాత్రలో జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సమయంలో జకీవుల్లాతో కలిసిన ప్రయాణం ప్రారంభమైందని తన గెలుపు కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అలాంటి నేత ఇలా అకాల మరణం చెందడం చాలా బాధాకరమని దగ్గుపాటి ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లపాటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ ను ఐక్యంగా ఉంచుతూ యువ గళం పాదయాత్రలో కీలకంగా వ్యవహరించిన జకీవుల్లా చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పెనుకొండ బాబయ్య దర్గా వరకు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం డోన్ ఇన్చార్జిగా, అబ్జర్వర్‌గా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించేవారన్నారు. పార్టీలో ఎంతో యాక్టివ్ గా ఉండే జకీవుల్లా ఇంత హఠాత్తుగా మరణించడం.. తనతో పాటు కార్యకర్తలు కూడా జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జకీవుల్లా మరణం పార్టీకి తీరని లోటని ఆయన కుటుంబం వెంట పార్టీ ఎప్పటికీ ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.





# రాబోయే అవకాశాలనూ పాలకులు అంచనా వేయగలగాలి

**- ప్రధాని నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ: తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం మాత్రమే కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా సోమవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చడానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.

టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం, పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలనలో పారదర్శకత, ఆవిష్కరణలు ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్పులు వస్తున్నాయన్నారు.

2023లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈ సందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ ఉద్బోధించారు.

# సాంప్రదాయ భారతీయ దుస్తుల్లో వాన్స్ పిల్లలు





న్యూఢిల్లీ: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబంతో సహా భారత పర్యటనకు విచ్చేశారు. సోమవారం ఉదయం ఢిల్లీలో దిగిన ఆయనకు భారత ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మీరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. కుమారులిద్దరూ కుర్తా పైజామా ధరించగా కుమార్తె అనార్కలీ డ్రెస్ వేసుకున్నారు. విమానం దిగిన తర్వాత వాన్స్ దంపతులను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు సాదరంగా ఆహ్వానించారు. వీరి రాక సందర్భంగా ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో సంప్రదాయ నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. వీటిని వాన్స్ పిల్లలు ఆసక్తిగా తిలకించారు. ప్రస్తుతం ఈ చిన్నారుల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారాయి. వాన్స్ సతీమణి ఉష చిలుకూరి తెలుగమ్మాయి అన్న సంగతి తెలిసిందే. ఆమె పూర్వీకులు ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లాకు చెందిన వారు. భారత సంస్కృతి, సంప్రదాయాలకు విలువనిచ్చే ఉషా.. జేడీ వాన్స్‌ను హిందూ సంప్రదాయంలో వివాహం చేసుకున్నారు. పిల్లల పేర్లను కూడా అలాగే పెట్టారు. ఇక, నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన జేడీ వాన్స్ పర్యటనలో భాగంగా రాజస్థాన్, ఆగ్రాలోని ప్రముఖ ప్రాంతాలను సందర్శించనున్నారు.

# ఐఐటీ గ్రామం పట్వాటోలీ

***జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి 40 మందికి పైగా అర్హత***

గయ: జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఆ గ్రామం రికార్డు ఫలితాలు సాధించింది. ఇటీవల వెల్లడైన ఫలితాల్లో 2,50,236 మంది కనీస కటాఫ్ పర్సంటైల్ స్కోర్ సాధించి.. జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత సాదించారు. ఈ అర్హత సాధించిన వారిలో 40 మందికి పైగా ఒకే గ్రామానికి చెందినవారు కావడం గమనార్హం. బీహార్లోని గయ జిల్లాలో 'ఐఐటీ విలేజ్' గా పేరుపొందిన పట్వాటోలీ గ్రామం నుంచి వారంతా ఉత్తీర్ణత సాధించడం దేశం దృష్టిని ఆకర్షించింది. వారిలో 28 మంది వృక్ష సంస్థాన్ కోచింగ్ సెంటర్ నుంచి శిక్షణ పొందినవారే.

పట్వాటోలీ గ్రామం 'ఐఐటీ విలేజ్ గా పేరు పొందడానికి బీజం 1991లోనే పడింది. ఆ ఊరి నుంచి ఆ ఏడాది జితేంద్ర పట్వా ఐఐటీలో సీటు సంపాదించారు. ఆ ఘనత సాధించిన తొలి వ్యక్తి ఆయన. తర్వాత ఆయన కెరీర్ పరంగా ఎదిగి, అమెరికాలో నివసిస్తున్నారు. కానీ తన మూలాలను మర్చిపోకుండా మిగతావారు తనలాగే ఎదగాలని ఆకాంక్షతో ఒక ఎన్జీఓను స్థాపించారు. ఇక అప్పటినుంచి ఆ గ్రామంలోని ప్రతి ఇంట్లో ఐఐటీ పదం వినిపిస్తూనే ఉంది. 20వేల మంది గ్రామస్థులు ఉన్న పట్వాటోలీని గతంలో మాంచెస్టర్ ఆఫ్ బీహార్‌గా పిలిచేవారు. వస్త్ర పరిశ్రమలు, చేనేత పని చేసుకునేవాళ్ళు ఎక్కువగా ఉండటంతో ఆ పేరు వచ్చింది. ఇప్పుడది ఇంజినీర్లకు నిలయంగా మారింది. ఇప్పటికీ అక్కడి కుటుంబాలు చేనేత పని మీదే ఆధారపడినప్పటికీ.. వారి పిల్లలు మాత్రం విద్యారంగంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు.

ఐఐటీల్లో చదవాలనుకునేవారికి వృక్ష సంస్థాన్..ఉచిత కోచింగ్ అందిస్తోంది. గ్రాడ్యుయేట్లు అందించే నిధులతో మెటీరియల్స్ ఇస్తోంది. ఢిల్లీ, ముంబయిలో నివసించే వారు ఆన్‌లైన్ వేదికగా విద్యార్థులకు కోచింగ్ ఇస్తుంటారు. దీనిపై వృక్ష వేద చెయిన్ ప్రెసిడెంట్ దుబేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ.. చాలా కుటుంబాల్లో తమ పిల్లలను పట్టణాలకు పంపించి చదవించలేని పరిస్థితి ఉంది. అందుకోసమే మేం వృక్ష వేద చెయిన్‌ను ప్రారంభించాం. ఒక లైబ్రరీ మోడల్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. ఒకప్పుడు పదో తరగతి దాటి చదవడమే కష్టమైన పరిస్థితులున్న ఆ గ్రామంలో బాలికలు ఉన్నత విద్యవైపు వెళ్లడానికి అవకాశాలు పెరిగాయి. ఇప్పుడు అక్కడ విద్యార్థులు నీట్ వైపు మొగ్గుచూపుతున్నారు. ఇక తాజాగా జేఈఈ మెయిన్లో ఉత్తీర్ణత సాధించిన వారిలో 28 మంది వృక్ష సంస్థాన్‌లో కోచింగ్ తీసుకోవటం విశేషం.

# జార్ఖండ్ ఎన్‌కౌంటర్‌లో మావోల అగ్రనేత ప్రయాగ్ మృతి

***- ఇతడిపై రూ. కోటి రివార్డ్***

బొకారో: జార్ఖండ్ రాష్ట్రంలోని బొకారో జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు ఊహించని రీతిలో ఎదరుదెబ్బ తగిలింది. లాల్ పానియా దగ్గర కోబ్రా 209 బెటాలియన్ సైనికులకు, మావోయిస్టులకు మధ్య సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, వారిలో ముగ్గురు అగ్రనేతలున్నారు. ఎన్‌కౌంటర్‌లో అరవింద్ యాదవ్, సాహెబ్ రామ్ మాంఝీ, ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ మృతి చెందారు. వీరిలో ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక మావోయిస్టు పార్టీలో కీలక నేతగా ఉన్నారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా వివేక్ కొనసాగుతున్నారు. వివేక్‌పై కోటి రూపాయలపైగా రివార్డు ఉంది. ఇతడిని పుచన, నాగ మాంఝీ, కరన్, లెతర అనే పేర్లతో కూడా పిలుస్తారు. ఇక ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మరో ఇద్దరు అరవింద్ యాదవ్, సాహెబ్ రామ్ మాంఝీపై కూడా రివార్డులు ఉన్నాయి. ఇద్దరిపై రూ.10 లక్షల చొప్పుల రివార్డులు ఉన్నాయి.

సంఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఏకే 47, ఎస్ఎల్ఆర్,



ఇన్సాస్, రైఫిల్స్‌తో పాటు మందుగుండు సామాగ్రిని సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జార్ఖండ్ పోలీసులతో పాటు కేంద్ర బలగాలైన సీఆర్పీఎఫ్ బలగాలు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

సోమవారం తెల్లవారుజామున లాల్‌పానియా వద్ద భద్రతాబలగాలకు, మావోలకు మధ్య ఎదురు కాల్పులు జరుగగా.. ఆరుగురు మావోలు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన మావోయిస్టుల అందరి మృతదేహాలను భద్రతా దళ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో వెంటనే ఇరువురి మధ్య భీకరమైన కాల్పులు సంభవించాయి.

ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ప్రయాగ్ మాంఝీ అలియాస్ వివేక్ స్వగ్రామం ధనాబాద్ జిల్లా తుండీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దల్‌బుద్. జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల్లో జరిగిన 100 దాడుల్లో ప్రయాగ్ కీలక పాత్ర పోషించాడు. ప్రశాంత్ హిల్స్ కేంద్రంగా మాంఝీ తన కార్యకలాపాలను నిర్వహించేవాడు. జార్ఖండ్‌లో అత్యధికంగా రివార్డ్ ఉన్న రెండో మావోయిస్టు నేత ప్రయాగ్ మాంఝీ. ఇతడి గురించి పక్కా సమాచారం అందుకున్న భద్రతబలగాలు అతడి కోసం వేట కొనసాగించాయి.

ఏడాది క్రితమే ప్రయాగ్ భార్య జయను పోలీసులు అరెస్ట్ చేశారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె చికిత్స కోసం వచ్చిన సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత చికిత్స పొందుతూ ప్రయాగ్ భార్య మృతి చెందింది.



**ఇప్పటికే మాపై నేతల ఆరోపణలు..**

# ఇప్పుడు రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా

**- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు తన పరిధి దాటి కార్యనిర్వాహక వ్యవస్థ విధుల్లో జోక్యం చేసుకుంటోందంటూ కొందరు బీజేపీ నేతలు చేసిన ఆరోపణలపై తొలిసారిగా సుప్రీంకోర్టు స్పందించింది. వక్ఫ్ చట్టంపై నిరసనల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో పారా మిలిటరీ దళాలను దింపేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఓ లాయర్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విష్ణు శంకర్ జైన్ అనే అడ్వకేట్ పశ్చిమ బెంగాల్‌లో చెలరేగుతున్న హింసకు సంబంధించి ఈ పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పారా మిలిటరీ దళాలను క్షేత్రస్థాయిలో మోహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు కేంద్రానికి సూచనలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. ముర్షిదాబాద్‌లో హింస కారణంగా ఎంత మంది హిందువులు ఆ ప్రాంతాన్ని వీడాల్సి వచ్చిందో తెలిపే నివేదికను కూడా అభ్యర్థించారు.

ఈ అభ్యర్థనపై జస్టిస్ బీఆర్ గవాయ్ సూటిగా స్పందించారు. పారా మిలిటరీ దళాలను మోహరించాలంటూ రాష్ట్రపతికి మేము ఆదేశాలు జారీ చేయాలని మీరు కోరుతున్నారా? ప్లీజ్.. మేము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామన్న ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయని తేల్చి చెప్పారు. సుప్రీంకోర్టుకు తదుపరి చీఫ్ జస్టిస్ కాబోతున్న ఒక సీనియర్ న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తికరంగా మారింది. రాజకీయ నేతల అసంతృప్తి సుప్రీంకోర్టు దృష్టిలోకి వెళ్లిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి సుప్రీంకోర్టు ఇటీవల కాలపరిమితి విధించిన ఉదంతం రాజకీయంగా కలకలం రేపిన విషయం తెలిసింది. అసెంబ్లీ పంపిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా తొక్కి పెట్టజాలరని జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఆర్టికల్ 142లోని ప్రత్యేక అధికారాల కింద సుప్రీం కోర్టు ఈ తీర్పు వెలువరించింది. దీనిపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ఘాటుగా స్పందించారు. సుప్రీం కోర్టు తన పరిధి దాటేసింది. ప్రతి విషయానికి సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి వస్తే ఇక పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలను మూసేయడం మంచిదని వ్యాఖ్యానించారు.

# పోప్ ఫ్రాన్సిస్ ఇకలేరు

## ప్రకటించిన వాటికన్ వర్గాలు - ప్రపంచ ప్రముఖుల నివాళి

కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14నుంచి ఆయన 38 రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం.. గతనెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికానుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. ఆయన్ను ప్రజల పోప్ అంటారు. తరచూ సామాజిక అంశాలపైనా ఆయన వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు.

**మరణానికి కొన్ని గంటలముందు కూడా..**

పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35వేలమందిని ఉద్దేశించి ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..! అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్



దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్యనుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు.

**ప్రముఖుల సంతాపం...**

"పోప్ మరణ వార్త తెలిసి హుతాశుడనయ్యాను. నేను ఆయన్ను ఆదివారమే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవి" అని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాళి ప్రకటించారు. "పోప్ ఫ్రాన్సిస్ మరణం బాధాకరం. మిలియన్లమంది కరుణ, మానవత్వం, ఆధ్యాత్మిక ధైర్యానికి ప్రతీకగా గుర్తుండిపోతారు. చిన్న వయసు నుంచే ఆయన క్రీస్తు ఆశయాల కోసం పనిచేశారు. పేదలు, విధివంచితుల కోసం ఆయన సేవలు చేశారు. బాధితుల్లో ఆయన ఆశ అనే స్ఫూర్తిని రగిలించారు. నేను ఆయనతో భేటీ అయినప్పుడు.. అన్నివిధాలా, సమ్మిళిత అభివృద్ధి విషయంలో నిబద్ధత నన్ను ప్రభావితం చేసింది. భారత ప్రజలపై ఆయన అభిమానం ఎంతో విలువైంది" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాళి ప్రకటించారు. 'నేడు పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షలమందిని ప్రభావితం చేసింది' అని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వానెర్ లెయెన్ నివాళి ప్రకటించారు. "పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షలమందికి ఆయనో స్ఫూర్తిదాత" – అని కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా నివాళి ప్రకటించారు. "పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచశాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం" అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి ప్రకటించారు.

# ట్రంప్ @ 100

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్.. మరికొన్ని రోజుల్లో వంద రోజుల పాలనను పూర్తి చేసుకోనున్నారు. ఈ మూడు నెలల కాలంలో ఎక్కడా తగ్గేదేలే అంటూ ఆయన దూసుకుపోయారు. వాణిజ్య యుద్ధంతో ప్రపంచ దేశాలను వణికిస్తున్న ట్రంప్.. ఎన్నో సంచలన, వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. తనదైన శైలిలో స్టేట్మెంట్లు ఇస్తూ ప్రత్యర్థులకు సవాలు విసిరారు. ఆయన పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. వాటిల్లో కొన్ని..

నన్ను దేవుడే రక్షించాడు. గత ఏడాది పెన్సిల్వేనియాలో తనపై జరిగిన హత్యాయత్నం నుంచి ఎలా బయటపడ్డారో ట్రంప్ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తొలి రోజునే వివరించారు. "అమెరికాను మళ్లీ గొప్పగా మార్చేందుకు దేవుడే నన్ను రక్షించాడు" అని పేర్కొన్నారు.

51వ రాష్ట్రంగా కెనడా..: ఇక పొరుగున ఉన్న కెనడా.. అమెరికా 51వ రాష్ట్రంగా మారుతుందని ట్రంప్ ఫిబ్రవరిలో చేసిన వ్యాఖ్యలు అక్కడి ప్రజల్లో ఆందోళన కలిగించాయి.

**ఎన్నికలు లేని నియంత..**

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని ఉద్దేశిస్తూ.. 'ఎన్నికలులేని నియంత' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ దేశంతో గతంలో కొనసాగిన స్నేహపూర్వక సంబంధాల్లో ఈ వ్యాఖ్యలు పెద్ద మార్పును సూచించాయి.

**ఎగతాళి వ్యాఖ్యలు..:**

ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించి.. ఆ తర్వాత 90 రోజుల విరామం ఇస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తాను విధించిన సుంకాలను తగ్గించడానికి పలు దేశాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని పేర్కొంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఆయా దేశాలు సంప్రదించేందుకు, డీలు కుదుర్చుకునేందుకు తన వెంట పడుతున్నట్లు ఆయన వ్యాఖ్యలు చేశారు.




**ఈయూపై..**

అమెరికాను దెబ్బతీయడానికే యూరోపియన్ యూనియన్ ఏర్పడిందని ట్రంప్ ఫిబ్రవరిలో తన మొదటి క్యాబినెట్ మీటింగ్లో వ్యాఖ్యలు చేశారు. అది దాని పని బాగా చేసిందని.. ఇప్పుడు తాను అధ్యక్షుడిని అయ్యానని పేర్కొన్నారు. త్వరలోనే దానిపై సుంకాలు విధిస్తానని అప్పుడే ప్రకటించారు.

**'ఆ జడ్జిని అభిశంసనకు గురిచేయాలి..**

ఓ జడ్జిపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. "నేను బలవంతంగా హాజరుకావడానికి కారకుడైన అనేకమంది మోసపూరిత న్యాయమూర్తుల్లో ఈయన ఒకరు. ఆయనను అభిశంసనకు గురిచేయాలి' అంటూ న్యాయమూర్తి జేమ్స్ బోయాస్బర్గ్ను ట్రూత్ సోషల్మీడియా వేదికగా ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ట్రంపును సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మందలించారు కూడా.

ఖలీస్థానీ దుశ్చర్య..

# కెనడాలోని హిందూ ఆలయంపై దాడి

కెనడాలోని సిక్కు వేర్పాటువాదులు మరోసారి రెచ్చిపోయారు. ఖలిస్థానీ జెండాలతో ఏప్రిల్ 19న సర్రేలోని శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం వద్ద వీరంగం సృష్టించారు. ఆ దాడిలో దేవాలయ ప్రవేశద్వారం, స్తంభాలు ధ్వంసమయ్యాయి. శనివారం ఉదయం 3గంటల ప్రాంతంలో ఇద్దరు దుండగులు ఖలిస్థానీ నినాదాలు చేస్తూ.. ఆలయంలోకి ప్రవేశించి స్తంభాలు, ద్వారాలపై ఖలిస్థానీ అనుకూల రాతలు రాశారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆధారాలు దొరకకుండా సీసీటీవీ కెమెరాలను దొంగలించారన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినే ఇటువంటి ద్వేషపూరిత విధ్వంసాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేశామని స్థానిక పోలీసులు వెల్లడించారు. ఘటన వెనుక భారత వ్యతిరేక శక్తుల హస్తం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామన్నారు. మళ్లీ ఇటువంటి దాడులు జరగకుండా ఆలయం వద్ద భద్రతా దళాలు మోహరించాయని అన్నారు.



# ఆమెరికా చట్టసభ్యులపై ఆంక్షలు

## ప్రతీకార చర్యలో బీజింగ్



చైనా–అమెరికా వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరడంతో.. పరస్పర ప్రతీకార చర్యలు వేగవంతమయ్యాయి. తాజాగా అమెరికా కాంగ్రెస్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ఎన్జీవో సంస్థల అధిపతులను లక్ష్యంగా చేసుకొని బీజింగ్ ఆంక్షలు విధించింది. హాంకాంగ్‌కు సంబంధించిన అంశాల్లో అతి ప్రవర్తన కారణంగానే ఈ చర్యలు తీసుకొన్నట్టు చైనా విదేశాంగశాఖ వెల్లడించింది. గత నెలలో ఆరుగురు చైనా, హాంకాంగ్ అధికారులపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్రంగా స్పందించిన చైనా.. ట్రంప్ ప్రభుత్వ తీరును ఖండించింది. అప్పుడే బీజింగ్ ప్రతీకారానికి సిద్ధమైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. "హాంకాంగుకు సంబంధించిన సమస్యపై అమెరికాకు చెందిన కాంగ్రెస్ సభ్యులు, అధికారులు, ఎన్జీవో అధిపతులు అతిగా స్పందిస్తున్నారు. తప్పుడు చర్యలపై చైనా ప్రతిఘటిస్తుంది" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్ పేర్కొన్నారు. కాగా.. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధికారం వచ్చాక ఆయన ప్రభుత్వం ప్రపంచ దేశాలపై టారిఫ్‌తో యుద్ధం చేస్తోంది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై అమెరికా 145 శాతం టారిఫ్‌లు విధించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిగా అగ్రరాజ్యంపైనా బీజింగ్ 125 శాతం టారిఫ్‌లను ప్రకటించింది. దీంతో ఇరు దేశాలమధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# హమాస్‌లో భారీగా రిక్రూట్‌మెంట్లు

గాజాలో యుద్ధం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న హమాస్.. ఇప్పుడు సైన్యంలో చిన్నపిల్లలు, యువతను కూడా నియమించుకోవడం మొదలు పెట్టింది. ఇప్పటికే దాదాపు 30,000 మంది యువతను ఇజ్ ఆడ్ దిన్ అల్ ఖస్సం బ్రిగేడ్లో చేర్చుకొన్నట్లు సౌదీకి చెందిన అల్ అరేబియా ఛానెల్ తన కథనంలో పేర్కొంది. వీరిలో చాలామంది గతంలో శిక్షణకు హాజరైనవారు ఉన్నట్లు అనుమానం వ్యక్తంచేసింది. కాకపోతే ఆ క్యాంపు ఇప్పటికీ ఉందా.. లేదా అనే అంశంపై స్పష్టత లేదని పేర్కొంది. కాకపోతే కొత్తగా హమాస్‌లో చేరిన వారికి గెరిల్లా యుద్ధతంత్రం, రాకెట్లు ప్రయోగించడం, బాంబులు అమర్చడం తప్ప ఇక ఇతర నైపుణ్యాలు లేవని పేర్కొంది. వీరి నియామకాలు కచ్చితంగా ఎప్పుడు జరిగాయో కూడా అల్–అరేబియా వెల్లడించలేదు. కానీ, జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందం రద్దయిన తర్వాతే వీరు గ్రూపులోకి వచ్చి ఉంటారని పేర్కొంది. ప్రస్తుతం హమాస్ వద్ద ఆయుధాలు, డ్రోన్లు, దీర్ఘశ్రేణి క్షిపణుల కొరత తీవ్రంగా ఉంది. గతంలో వాడిన క్షిపణుల శకలాలను, పేలకుండా ఉండిపోయిన ఇజ్రాయెల్ దళాల మందుగుండును రీసైకిల్ చేస్తున్నారు. వీటిని భూమిపై అమర్చే పేలుడు పదార్థాలుగా వాడుతున్నట్లు తెలుస్తోంది.

హమాస్ నిధులలేమితో కటకటలాడుతోంది. కనీసం సంస్థలోని సభ్యులకు కూడా చెల్లింపులు చేయలేని స్థితికి జారిపోయింది. ఈ పరిస్థితిని అరబ్ ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించాయట. గాజాలోకి వెళ్లే మానవీయ సాయంలో ఇజ్రాయెల్ భారీగా కోత విధించడంతో.. హమాస్ దోచుకొని, విక్రయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆ పత్రిక పేర్కొంది.





# జీటీ వైపు పరుగెత్తిన విజయం!

## 39 పరుగుల తేడాతో కేకేఆర్ ఓటమి

*ఐపీఎల్ 2025లో భాగంగా తాజాగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచులో గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. 39 పరుగుల తేడాతో గెలుపొందింది.*

*199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 159 పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ అజింక్యా రహానే (36 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 50) హాఫ్ సెంచరీ చేశాడు. యాండ్రూ రసెల్ 15 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్స్ సాయంతో 21 కాసేపు దూకుడుగా ఆడి ఔట్ అయ్యాడు. ఇతడు ఔట్ అవ్వడం జీటీకి మరింత కలిసి వచ్చింది. చివర్లో రింకూ సింగ్ (14 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ 17 పరుగులు), రఘువంశీ (13 బంతుల్లో 27 నాటౌట్) పరుగులు చేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ తలో రెండు వికెట్లు తీయగా, సిరాజ్, ఇషాంత్ శర్మ, వాష్టింగ్టన్ సుందర్, సాయి కిశోర్ తలో వికెట్ తీశారు.*

*అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ భారీ స్కోరు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (55 బంతుల్లో 90: 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ చేసే అవకాశాన్ని కాస్తలో చేజార్చుకున్నాడు. సాయి సుదర్శన్ (36 బంతుల్లో 52: 6 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి హాఫ్ సెంచరీతో మెరిశాడు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సుదర్శన్ 33 బంతుల్లో, గిల్ 34 బంతుల్లో అర్ధ శతకాలు చేశారు. వీరిద్దరూ ఒకే ఓవర్‌లో హాఫ్ సెంచరీలు చేయడం విశేషం. జోస్ బట్లర్ (23 బంతుల్లో 41: 8 ఫోర్లు) దూకుడు ప్రదర్శన చేశాడు. రాహుల్ తెవాతియా (0) డకౌట్ గా వెనుదిరిగాడు. ఆఖర్లో షారుక్ ఖాన్(11) పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, రస్సెల్ తలో వికెట్ తీశారు.*

# రోహిత్ శర్మ భావోద్వేగం!

**అప్పుడు స్టేడియంలోకి రానివ్వలేదు..**



తన చిన్నతనంలో వాంఖడే స్టేడియంలోకి అనుమతివ్వలేదని, ఇప్పుడు తన పేరిటే స్టేడియంలో స్టాండ్ ఏర్పాటు చేశారని టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మ తెలిపాడు. తన పేరిట స్టాండ్ ఏర్పాటు చేశారనే విషయం తెలిసాక.. తన నోట మాట రాలేదని, ఎలా రియాక్టవ్వాలో కూడా తెలియలేదని రోహిత్ శర్మ భావోద్వేగానికి గురయ్యాడు.

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం ముంబై వేదికగా జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ(45 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో సీఎస్‌కేను చిత్తు చేసింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.

ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ తన స్టాండ్‌వైపే ఓ భారీ సిక్సర్ కొట్టాడు. మ్యాచ్ అనంతరం ఈ విషయాన్ని రోహిత్ శర్మ ముందు హోస్ట్ ప్రస్తావించగా.. తాను అంతగా గుర్తించలేదన్నాడు. బ్యాటింగ్ చేసే సమయంలో తన పేరిట ఉన్న స్టాండ్ కనిపించలేదన్నాడు. అయితే తన పేరిట స్టాండ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపాడు.

'కుర్రాడిగా ఈ మైదానాకి వచ్చి ఆటను ఆస్వాదించిన నాకు.. నా పేరిట స్టాండ్ పెట్టడం.. ఆ స్టాండ్ వైపు సిక్స్ కొట్టడం మాటల్లో చెప్పలేని అనుభూతినిచ్చింది. నా చిన్నతనంలో స్టేడియంలోకి రాకుండా అడ్డుకున్నారు. కానీ ఇప్పుడు నా పేరిటే ఓ స్టాండ్ ఏర్పాటు చేశారు. ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. నా పేరిట ఓ స్టాండ్ పెట్టడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ విషయం తెలిసిన తర్వాత ఎలా రియాక్ట్ అవ్వాలో కూడా నాకు తెలియలేదు. వాంఖడే స్టేడియంలోనే నేను ఆటగాడిగా ఎదిగాను.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# భారత్‌లో ఇంటర్నేషన్ జావెలిన్‌త్రో ఈవెంట్

## 'నీరజ్ చోప్రా క్లాసిక్ 2025'

భారత్‌లో క్రికెట్ తర్వాత ఆ స్థాయిలో గుర్తింపు ఉన్న స్పోర్ట్ మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు. ఆ క్రీడకు ఉన్నంత క్రేజ్ ఇంకో స్పోర్ట్?కు లేదనే చెప్పొచ్చు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. మిగతా స్పోర్ట్స్‌లపై వైపు కూడా అభిమానులు చూస్తున్నారు. అందులో ఒకటే జావెలన్ త్రో. జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన 2020లో ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించి అందరి చూపు తన వైపు, జావెలిన్ త్రో వైపు చూసేలా చేశాడు నీరజ్ చోప్రా. అనంతరం 2024లో పారిస్ వేదికగా జరిగిన ఒలింపిక్స్‌లో కూడా సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. అలా భారత్‌లో జావెలిన్ త్రో క్రీడను పాపులర్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాడు. చాలా మందికి జావెలిన్ త్రోపై అవగాహన పెరగడానికి నీరజ్ చోప్రా ఒక కారణం. అయితే ఈ క్రీడను మరింత విస్తరించడానికి మరో ముందడుగు పడింది. అందులో నీరజ్ చోప్రా కీలక ప్రాత్ర పోషించాడు.

జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్‌తో కలిసి, భారతదేశంలో మొట్టమొదటి అంతర్జాతీయ జావెలిన్ పోటీ "నీరజ్ చోప్రా క్లాసిక్ 2025"ను ప్రారంభించనున్నట్లు ప్రకటించాడు నీరజ్. ఈ చారిత్రాత్మక ఈవెంట్‌కు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చింది. ఈ ఇంటర్నేషనల్ ఈవెంట్?లో నీరజ్ చోప్రాతో పాటు థామస్



రోహ్లర్, ఆండర్సన్ పీటర్స్, జూలియస్ యెగో, రుమేష్ పతిరాగే, లూయిజ్ మౌరిసియో డా సిల్వా, ఆండర్సన్ పీటర్స్, థామస్ రోహ్లర్ కర్టిస్ థాంప్సన్ వంటి జావెలిన్ త్రో అత్యుత్తమ క్రీడాకారులు పాల్గొంటారు. త్వరలో మరికొంత మంది జాతీయ, అంతర్జాతీయ అథ్లెట్లు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది.

### ఇది నా కల : నీరజ్ చోప్రా

ఈ ఈవెంట్ నిర్వహించడం పట్ల నీజర్ చోప్రా సంతోషం వ్యక్తం చేశాడు. "భారత్ ఇలాంటి అంతర్జాతీయ జావెలిన్ పోటీ జరగడం ఇదే మొదటి సారి. నేను పోటీల కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, ఈ ఈవెంట్‌లు ఎంత బాగా నిర్వహిస్తున్నారో, ప్రజలు ఆ వాటికి ఎలా మద్దతు ఇస్తారో చూశాను. ఆ రోజుల నుంచి ఇది నా చిరకాల కల. నేను ఆ పోటీలను చూసి చాలా ఆనందించాను. అయితే ప్రపంచ స్థాయి అథ్లెట్లు పాల్గొనే ఇలాంటి ఈవెంట్‌లను నిర్వహించే అవకాశం మనకు ఎప్పుడైనా లభిస్తుందా అని నేను తరచుగా ఆలోచించే వాడిని. మేము(భారత ప్లేయర్లు) వారితో పాటు పోటీ పడితే, మా అభిమానులు మా ప్రదర్శనను చూడవచ్చు అనే కల ఉండేది. ఇప్పుడు ఇది నిజమైంది. ఇది యువ అథ్లెట్లకు స్ఫూర్తినిస్తుందని నేను నమ్ముతున్నాను. ఈ పోటీని నేను ప్రత్యక్షంగా చూడటానికి ఎదురుచూస్తున్నాను." అని నీరజ్ చోప్రా వివరించాడు.

# వార్షిక కాంట్రాక్టులను ప్రకటించిన బీసీసీఐ

టీమిండియా ఆటగాళ్ల వేతనాలకు సంబంధించిన వార్షిక(2024-25) కాంట్రాక్టులను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. ఈ సారి 34 మంది ఆటగాళ్లకు సెంట్రల్ కాంట్రాక్టుల్లో చోటు దక్కగా.. ఆ వివరాలను బీసీసీఐ సోమవారం అధికారికంగా వెల్లడించింది. గతేడాది బీసీసీఐ ఆగ్రహానికి గురై సెంట్రల్ కాంట్రాక్ట్‌లు కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ తిరిగి కాంట్రాక్ట్‌ల్లో చోటు దక్కించుకున్నారు.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగైన ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌కు గ్రేడ్ బీ కాంట్రాక్ట్ దక్కగా.. ఇషాన్ కిషన్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్ట్ లభించింది. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి గ్రేడ్ సీ కాంట్రాక్ట్ వరించింది. టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ తన గ్రేడ్ ఏ కాంట్రాక్ట్‌ను నిలబెట్టుకున్నాడు.

**కేఎస్ భరత్ ఔట్..**

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఏ ప్లస్ గ్రేడ్ రిటైన్ చేసుకున్నారు. కోహ్లీ, రోహిత్, జడేజా అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికినా.. వారికి ఏ ప్లస్ గ్రేడ్ కాంట్రాక్ట్ ఇవ్వడం గమనార్హం. రెగ్యూలర్‌గా మూడు ఫార్మాట్లు ఆడే ఆటగాళ్లకు మాత్రమే ఏ ప్లస్ గ్రేడ్ కాంట్రాక్ట్ ఇస్తారు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంతో అశ్విన్.. కాంట్రాక్ట్ పునరుద్దరించలేదు. తెలుగు తేజం కేఎస్ భరత్, జితేశ్ శర్మ కాంట్రాక్ట్‌ల్లో చోటు కోల్పోయారు. నిర్దేశిత సమయంలో మూడు టెస్ట్‌లు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడిన ఆటగాళ్లకు అటోమెటిక్‌గా గ్రేడ్ సీ కాంట్రాక్ట్ దక్కుతుందని గతేడాది బీసీసీఐ ప్రకటించింది.

గ్రేడ్ ఏ ప్లస్ ఆటగాళ్ల రూ.7కోట్ల వార్షిక వేతనం అందనుండగా.. గ్రేడ్ ఏ ఆటగాళ్లకు రూ. 5 కోట్లు, గ్రేడ్ బీ ప్లేయర్లకు రూ.3 కోట్లు, గ్రేడ్ సీ ఆటగాళ్లకు రూ.కోటి రూపాయలు ఇస్తారు. ఈ వార్షిక వేతనం మ్యాచ్ ఫీజులు, అలవెన్స్‌లకు అదనం.

**బీసీసీఐ వార్షిక కాంట్రాక్ట్‌లు..**


***గ్రేడ్ ఎ+:*** *రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా.*

***గ్రేడ్ ఎ:*** *మహమ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభమన్ గిల్, హార్దిక్ పాండ్యా, మహమ్మద్ షమీ, రిషభ్ పంత్.*

***గ్రేడ్ బి:*** *సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్.*

***గ్రేడ్ సి:*** *రింకూ సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, సంజు శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పాటిదార్, ధృవ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.*

## బ్లో అప్




# డ్రాగన్‌ని డిస్కస్ చేస్తూ..

ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న 'డ్రాగన్' సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కర్ణాటకలో మంగళవారం సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో సినిమాపై హైప్‌ను రేకెత్తిస్తూ.. సముద్రం ఒడ్డున 'ఎన్టీఆర్ –ప్రశాంత్ నీల్' నిలబడి కథపై చర్చించుకుంటూ కనిపించారు. ఈ సందర్భంగా వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోను విడుదల చేశారు. మంగళూరులో నిర్మించిన గ్రాండ్ పోర్ట్ సెట్‌లో సినిమా యాక్షన్ షెడ్యూల్ జరగనుంది. ఇక మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది. అయితే, 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందన్న అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 వేసవిలో పాన్ ఇండియా వైడ్‌గా విడుదల చేయాలని భావిస్తున్నారు.



# స్ట్రెయిట్ తెలుగు సినిమాతో సూర్య?



తమిళ స్టార్ హీరో సూర్య తెలుగులో డైరెక్ట్ సినిమా చేయడానికి చాలా కాలంగా చూస్తున్నాడు. తెలుగు ప్రేక్షకులూ ఎంతో ఆసక్తిగానే ఎదురు చూస్తున్నారు. ఈక్రమంలో వెంకీ అట్లూరికి సూర్య ఓకే చెప్పిన సంగతి తెలిసిందే. పైగా సూర్యతో వెంకీ అట్లూరి తన సినిమాని స్టార్ట్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడు. ఇప్పటికే, సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేసాడు. జీవి ప్రకాష్, సూర్య సినిమాకు వెంకీతో కలిసి మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టాడు. అందుకోసం దుబాయ్‌లో మ్యూజిక్ సిట్టింగ్స్ స్టార్ట్ చేశారట. ఏ గెటప్‌లు, సందేశాలు లేకుండా చక్కటి లవ్ స్టోరీని వెంకీ, సూర్యకి చెప్పాడట. ఈ సినిమాకు హీరోయిన్‌గా భాగ్యశ్రీ భోర్సేను తీసుకునే ప్లాన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ ప్లేస్‌లోకి గ్లామరస్ బ్యూటీ 'కాయదు లోహర్'ను తీసుకోబోతు న్నారట. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ సినిమాని నిర్మిస్తున్నాడు. త్వరలోనే మోషన్ పోస్టర్‌తో అధికారికంగా సినిమాను ప్రకటించనున్నారు మేకర్స్. మరి ఈ సినిమా ఏ రేంజ్‌లో విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# మదర్ రోల్స్ ఎంతో ఉత్తమం



సీనియర్ హీరోయిన్ సిమ్రాన్ ప్రస్తుతం తాను చేయబోయే సినిమాలపై, తానూ కనిపించే పాత్రలపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తాజాగా ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సిమ్రాన్ స్టేజ్‌పై మాట్లాడుతూ..'కొన్ని రోజుల క్రితం నాకు బాగా తెలిసిన తోటినటికి ఓ మెసేజ్ పంపించాను. ఆమె నటించిన ఓసినిమాని ఉద్దేశించి అందులో రాసుకొచ్చాను. ఆ సినిమాలో ఆమె పాత్ర చాలా బాగుందని.. ఆ రోల్ చూసి ఆశ్చర్య పోయానని మెసేజ్‌పంపాను.దానికి ఆమె వెంటనే స్పందించింది. ఆంటీ రోల్స్‌లో నటించడంకంటే ఇది ఎంతో ఉత్తమమంటూ నాకు సమాధానంగా ఆమె మెసేజ్ పంపింది' అని సిమ్రాన్ తెలిపింది. సిమ్రాన్ ఇంకా మాట్లాడుతూ..'నిజం చెప్పాలంటే ఆమె పంపిన మెసేజ్ నన్ను ఒకింత షాక్‌కు గురి చేసింది. ఆమె ఎంతో చులకనగా మాట్లాడినట్టు అనిపించింది. ఈ వేదికగా ఆమెకు నేనుచెప్పేది ఒక్కటే. పనికిమాలిన డబ్బా రోల్స్‌లో నటించడం కంటే,ఆంటీ లేదా అమ్మపాత్రలు పోషించడం ఎంతోఉత్తమం. ఏ వర్క్ చేసి నా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగా లి'అంటూ సిమ్రాన్ తెలిపింది. ఇటీ వల విడుదలైన'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో సిమ్రన్ అతిథి పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించారు.

# కెమెరా చూపంతా అక్కడే..

హీరోయిన్ మాళవికా మోహనన్‌కి రీసెంట్‌గా 'తంగలాన్' సినిమాతో మంచి హిట్ వచ్చింది. ప్రస్తుతం 'రాజా సాబ్', 'సర్దార్ 2' సినిమాలతో బిజీగా ఉన్న బ్యూటీ.. తాజాగా దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల నాభి, నడుము చూపించడానికి డైరెక్టర్లు ఎక్కువగా దృష్టి పెడతారంటూ క్రేజీ కామెంట్స్ చేసింది. మాళవికా మోహనన్ ఏం మాట్లాడిందంటే.. 'దక్షిణాది సినిమాల్లో నేను నటిస్తున్నాను. ఆ సినిమాల గురించే నేను ఇప్పుడు మాట్లాడుతున్నాను. ముఖ్యంగా నేను ముంబైలో పెరిగా కాబట్టి, దక్షిణాది సినిమాల గురించి నా కెరీర్ మొదట్లో నాకు పెద్దగా అవగాహన లేదు. కానీ, దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల నాభి, నడుము చూపించడానికి డైరెక్టర్లు ఎక్కువగా ఇష్టపడతారని తర్వాతఅర్థం అయింది. నాకు ఇదంతా ఆశ్చర్యంగా ఉంటుంది. హీరోయిన్ల ఫొటోలు చూసేటప్పుడు కూడా వారి శరీర భాగాలను జూమ్ చేసి మరీ చూస్తారు. అందులోనూ నాభిని ఎక్కువగా చూస్తారు' అంటూ మాళవికా మోహనన్ వ్యాఖ్యానించింది.



# మళ్లీ.. రెండోపెళ్లి రూమర్

సమంత –నాగచైతన్య విడిపోయాక సామ్ ఒంటరిగానే ఉంటుంది. అయితే సమంత రెండో పెళ్లిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ తెలిసిందే. తాజాగా ఈ వార్తపై మళ్లీ రూమర్ వైరల్ అవుతుంది. సమంత రెండో పెళ్లికి సిద్ధమవుతుందని, తన బాయ్‌ఫ్రెండ్ రాజ్ నిడుమోరుతో పెళ్లి పీటలు ఎక్కబోతుందని టాక్. వీరిద్దరూ కలిసి నిన్న తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దీంతో రూమర్‌కి బలం చేకూర్చినట్లు అయింది. పైగా, ఇప్పటికే వారిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని, మే నెలలో పెళ్లిపీటలు ఎక్కబోతున్నారని కొత్తగా గాసిప్ వినిపిస్తోంది. అన్నట్టు సామ్ –రాజ్ పెళ్లికి ఇరు కుటుంబాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇటు సమంతగానీ, అటు రాజ్‌గానీ స్పందించలేదు. ఇక సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభం' సినిమాలో అంతా కొత్తవారే నటించారు. నటిగా తన కెరీర్ మొదలు పెట్టిన సమయంలో యాక్టింగ్ గురించి తనకు పెద్దగా తెలియదన్నారు సమంత. 'శుభం' సినిమాలో నటీనటులు బాగా చేశారని సామ్ చెప్పింది.

# బోర్డర్‌కి రెడీ అవుతున్నా

బాలీవుడ్ యాక్షన్ హీరో సన్నీడియోల్ నటించిన లేటెస్ట్ మూవీ 'జాట్' బాక్సాఫీస్ దగ్గర సందడి చేసింది. ఆ సినిమా సక్సెస్‌తో సన్నీ డియోల్ ఫుల్ హ్యాపీగా ఉన్నాడు.ఇప్పుడు తన నెక్స్ట్‌చిత్రం కోసం రెడీ అవుతున్నట్లు సన్నీ పేర్కొన్నాడు. సన్నీ డియోల్ కెరీర్‌లో క్లాసిక్ చిత్రంగా నిలిచిన 'బోర్డర్'మూవీ అందరికీ తెలిసిందే. ఈ మూవీ సీక్వెల్‌ను దర్శకుడు అనురాగ్ సింగ్ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్నాడు. ఆ షూటింగ్‌లో త్వరలోనే తాను జాయిన్ కాబోతున్నట్లు సన్నీ డియోల్ తెలిపాడు. బాలీవుడ్ ఆడియెన్స్ తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరయిన సన్నీ డియోల్ ఇప్పుడు 'బోర్డర్–2' మూవీ కోసం రెడీ అవుతుండటంతో చిత్రంలో ఆయన పాత్ర ఎలా ఉండబోతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. నాటి 'బోర్డర్' చిత్రంలాగా ఈ సీక్వెల్ మూవీ ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో?నని ఆసక్తిగా చూస్తున్నారు.




# ఆ దర్శకుడి? ప్రవర్తన నచ్చలేదు

బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ విద్యాబాలన్ గతంలో క్యాస్టింగ్ కౌచ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఓ దర్శకుడు తనతో అసభ్యకరంగా ప్రవర్తించాలనుకున్నాడని ఈ స్టార్ హీరోయిన్ ఆ మధ్య సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు తాజాగా 'ఒక నిర్మాత నాతో చాలా దారుణంగా ప్రవర్తించాడు.. అసభ్యంగా పిలిచాడు' అంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో విద్యాబాలన్ మాట్లాడుతూ.. 'ఒక నిర్మాత నాతో చాలా దారుణంగా ప్రవర్తించాడు. నేరుగా నా దగ్గరకు వచ్చి నన్ను అసభ్యంగా పిలిచాడు. అతను నన్ను అలా అవమానించిన తర్వాత నేను అద్దంలో ఆరు నెలలు నా ముఖం కూడా చూసుకోలేదు' అని విద్యాబాలన్ తెలిపింది. విద్యాబాలన్ ఇంకా మాట్లాడుతూ 'ఆ సమయంలో ఆ నిర్మాతలాంటి కొందరు వ్యక్తులు మాట్లాడే మాటలు నాపై నాకున్న నమ్మకాన్ని పూర్తిగా నాశనం చేశాయి. అలాగే, ఒక సినిమా కోసం నేను బరువు పెరుగుతున్న సమయంలో బాడీ షేమింగ్ చేసేవారు. ఒకసారి మలయాళంలో కూడా అవకాశం వచ్చింది. కానీ, ఆ సినిమా ప్రారంభం కాకముందే ఆగిపోయింది. దీంతో నన్ను దురదృష్టవంతురాలు అంటూ ప్రచారం చేశారు. మూవీ టీం ఆపేసినా.. అక్కడ నను బ్లేమ్ చేశారు. చెప్పుకుంటూ పోతే నా కెరీర్‌లో ఇలాంటివి చాలా..' అని చెప్పుకొచ్చింది విద్యాబాలన్.